జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 28 8 పేజీలు వెల : 5.00

## 7వేల గ్రామాలకు..
## 4జీ మొబైల్ నెట్‌వర్క్

**32,152 కి.మీ రోడ్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం**



ఢిల్లీ, నవంబరు 17, ప్రజాపాలన ప్రతినిధి:మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం అమలుచేస్తున్న పథకాన్ని 2023 వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. 2016 నుంచి 9 రాష్ట్రాల్లోని 44 జిల్లాల్లో 105 బ్రిడ్జిలతో పాటు 4,490 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్. 5,714 కిలోమీటర్ల రోడ్లు, 358 బ్రిడ్జిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. వీటికి అదనంగా 1,887 కిలోమీటర్ల రోడ్లు, 40 బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు.దేశంలోని సుదూర ప్రాంతాల్లో రూ.33,822 కోట్లతో 32,152 కి.మీ రోడ్ల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. అలాగే.. మొబైల్ నెట్ వర్క్ అందని ప్రాంతాలకు 4జీ సర్వీసులు అందించే స్కీమ్ కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గఢ్, జార?ండ్, మహారాష్ట్ర, ఒడిశాలో ఈ స్కీంను అమలు చేయనున్నారు. దీని ద్వారా 44 జిల్లాల్లో 7 వేల గ్రామాలకు 4జీ మొబైల్ సర్వీసులు అందించనున్నారు. ఈ ప్రాజెక్ట్ విలువ రూ.6,466 కోట్లుగా అంచనా వేశామన్నారు.

## నిధులు కేంద్రానివి..
## ఫొటోలు కేసీఆర్‌వి: ఈటల రాజేందర్

మంచిర్యాల,నవంబరు 17, ప్రజాపాలన ప్రతినిధి: వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్దాలు చెబుతున్నారని ఓ ప్రకటనలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. సెంటిమెంట్ మీద ఓట్లు అడిగే హక్కు కేసీఆర్‌కు లేదన్నారు. నిధులు కేంద్రానివి.. ఫొటోలు కేసీఆర్‌వినని ఈటల ఎద్దేవా చేశారు. కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మేపరిస్థితి రాష్ట్రంలో లేదని విమర్శించారు. "పథకాలు, ప్రలోభాలకు గురి చేసినా కూడా హుజురాబాద్ ప్రజలు నన్ను అక్కున చేర్చుకున్నారు. నా గెలుపుతో కేసీఆర్‌కు నిద్ర పట్టడం లేదు. హుజురాబాద్ ఎన్నికల్లో అధికార పార్టీ రూ. 600 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ప్రజల విశ్వాసాన్ని పొందలేక పోయారు. 2023 సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ అహంకారానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు. నేతలుగా ఎదిగే వారికి హుజురాబాద్ ఒక ప్రయోగశాలగా మారింది." అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## నేడు మహాధర్నాలో పాల్గొననున్న కేసీఆర్



హైదరాబాద్, నవంబరు 17, ప్రజాపాలన ప్రతినిధి:రైతుల పక్షాన రేపు టీఆర్ఎస్ ధర్నా చేస్తుందన్నారు మంత్రి హరీష్ రావు. నేడు ఇందిరాపార్క్ దగ్గర సీఎం కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు అందరూ హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా ధర్నాచౌక్ దగ్గర ఏర్పాట్లను పరిశీలించారు. వడ్ల కొనుగోళ్లపై కేంద్రం వెుుండి వైఖరి వీడాలన్నారు. పంజాబ్ లో కొంటరు...తెలంగాణలో ఎందుకు కొనరని ప్రశ్నించారు మంత్రి హరీష్ రావు. రైతుల కోసమే మహాధర్నా అన్నారు మంత్రులు. వడ్లు కొనాల్సిన బాధ్యత కేంద్రం మీద ఉందన్నారు.

## వాక్సినేషన్ లో రాష్ట్రం..
## దేశానికే ఆదర్శంగా ఉండాలి



హైదరాబాద్, నవంబరు 17, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ రెండు డోసుల వాక్సిన్ త్వరగా పూర్తి చేయాలన్నారు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతీ ఒక్కరికి వాక్సిన్ ఇవ్వాలని సూచించారు. బుధవారం బీఆర్కే భవన్ లో అన్ని జిల్లాల వైద్యాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి హరీశ్. రాష్ట్రంలో ని ఏ గ్రామాన్ని వదలకుండా వాక్సినేషన్ ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. వందకు వంద శాతం మొదటి డోస్, రెండో డోస్ పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో జనాభా ఎక్కువ ఉంటే రూరల్ లో పని చేస్తున్న వైద్య సిబ్బంది సహకారంతో వాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఏ జిల్లా కూడా వాక్సినేషన్ లో వెనుకపడకూడదన్నారు. వికారాబాద్ జిల్లాలో వాక్సిన్ ప్రక్రియ వేగంగా సాగుతోందని.. ఇదే తీరులో అన్ని జిల్లాలు ముందుకు సాగాలన్నారు మంత్రి హరీశ్ రావు. ప్రతీ డీఎం అండ్ హెచ్ వో ఫీల్డ్‌లో ఉండి వాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు అన్ని శాఖల తో సమన్వయం చేసుకుని వాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వారం తర్వాత కలెక్టర్లతో ఈ విషయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా ఉండేలా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారని.. అదే స్ఫూర్తితో వాక్సినేషన్ లో రాష్ట్రం.. దేశానికే ఆదర్శంగా ఉండేలా పని చేయాలన్నారు. టీమ్ వర్క్ తో ఇది సాధ్యమవుతుందన్నారు.

## ఏపీ గవర్నర్
## బిశ్వభూషణ్‌కు స్వల్ప అస్వస్థత



నవంబరు 17, ప్రజాపాలన ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కు కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయింది. హరిచందన్ బుధవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. దీంతో.. ఆయనను విజయవాడ నుంచి హైదరాబాదుకు ప్రత్యేక విమానంలో తరలించారు. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో మధ్యాహ్నం చేర్పించారు. ఆయనకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించగా కరోనా పాజిటివ్ అని తేలింది. దీనికి సంబంధించి ఏఐజీ డాక్టర్లు హెల్త్ బులెటిన్ లో తెలిపారు. ప్రస్తుతం ఆయనకు ఆక్సిజన్ అందిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు
## ఈ నెల 21 వరకు వర్క్‌ఫ్రం హెూం



ఢిల్లీ, నవంబరు 17, ప్రజాపాలన ప్రతినిధి: ఢిల్లీలో కాలుష్యం ప్రమాదకర స్థాయి చేరడంతో ఢిల్లీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. స్కూళ్లు, కాలేజీలు మూసివేయాలని నిర్ణయించింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు కేవలం ఆన్ లైన్ తరగతులు మాత్రమే నిర్వహించాలని మంత్రి గోపాల్ రాయ్. అంతేకాదు..ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 21 వరకు వర్క్ ఫ్రం హెూం అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. నిర్మాణాలు, కూల్చివేత పనులు ఈ నెల 21 వరకు ఆపేయాలని ఆదేశించారు. ఇక కాలుష్య తీవ్రత తగ్గించేందుకు 372 ట్యాంకర్లతో నీటిని చల్లుతున్నట్టు చెప్పారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు మొత్తంగా 1000 ప్రైవేట్ సీఎన్జీ బస్సులను రెంటుకు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇది నేటి నుంచి ప్రారంభం కానుందన్నారు.

## 100కు 97మార్కులు వేసి ఆశీర్వదించారు: జగన్

### స్థానిక ఫలితాలపై జగన్ స్పందన



అమరావతి,నవంబరు 17, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో మిగిలిపోయిన స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించడంతో ముఖ్యమంత్రి జగన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికలు జరిగిన అన్ని చోట్లా వైసీపీ భారీ ఆధిక్యంతో కైవసం చేసుకోవడంపై జగన్ స్పందిస్తూ 100కు 97 మార్కులు వేసి ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. ఒకటి ఆరా మినహా దాదాపు అన్ని స్థానాల్లోనూ చారిత్రక రీతిలో విజయం సాధించడంతో ట్విటర్ వేదికగా జగన్ స్పందించారు. ఓటరు దేవుళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. 'దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలు... ఇవే ఈ రోజు ఇంతటి ఘన విజయాన్ని అందించాయి. గ్రామంతో పాటు నగరం కూడా పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలిచింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో 100కు 97 మార్కులు వేసిన అవ్వాతాతలు, అక్కాచెల్లెళ్ళు, సోదరులందరికీ ధన్యవాదాలు' అని సీఎం జగన్ పేర్కొన్నారు.

**మున్సిపాలిటీలు, నగరపంచాయతీలు ఇవే..**

కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేట, కొండపల్లి, గుంటూరు జిల్లాలోని దాచేపల్లి, గురజాల, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆకివీడు, నెల్లూరు జిల్లాలో నెల్లూరు నగరపాలక సంస్థతోపాటు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా కుప్పం,**(మిగతా 2లో..)**

## తడిసిన ధాన్యం కూడా కొనే ప్రయత్నం చేస్తాం



సిరిసిల్ల, నవంబరు 17, ప్రజాపాలన ప్రతినిధి: వానాకాలం పంటను ప్రభుత్వమే పూర్తిగా కొంటుందన్నారు మంత్రి కేటీఆర్. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన ఆయన.. జిల్లాలో ఇప్పటికే 52 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని.. ఇంకా 3 లక్షల టన్నుల పంట కొనవలసి వస్తుందని తెలిపారు. తడిసిన ధాన్యం కూడా కొనే ప్రయత్నం చేయాలని అధికారులకు తెలిపామన్నారు. రాష్ట్రంలో 4,743 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయానికి, నీటీ వసతులకు కేంద్రం ఎలాంటి సహాయాన్ని అందించలేదని.. యాసంగి ధాన్యం కొనమనే అనేదాన్ని కేంద్రం పునసమీక్షించుకోవాలన్నారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేయనున్నట్లు తెలిపారు. కేంద్రానికి తెలంగాణ ధనం కావాలి కానీ, ధాన్యం వద్దు అనే కేంద్ర విధానాన్ని వ్యతిరేఖిస్తున్నామన్నారు. అంతకు ముందు..మానేరు నదిలో చెక్‌డ్యామ్‌లో ఈతకు వెళ్లి మృతి చెందిన ఆరుగురు విద్యార్థుల కుటుంబాలను కేటీఆర్ పరామర్శించారు. వారి కుటుంబాలను కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఒక్కో విద్యార్థి కుటుంబానికి రూ.5లక్షల చెక్కులను అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దుర్ఘటన జరిగిన ప్రమాదంలో హెచ్చరిక బోర్డులు పెట్టడంతో పాటు గస్తీ ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు మంత్రి కేటీఆర్.

PAY BACK TO SOCIETY SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna
Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676
H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, నవంబర్ 17, ప్రజాపాలన:అధికారులు, ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కమిటీ సభ్యులు చట్టంపై ప్రజల్లో పూర్థి స్థాయి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో డి.సి.పి. ఉదయ్ కుమార్ తో కలిసి జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు, రాజస్వ మండల అధికారులు, ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ బాధితులకు సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటుందని, చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా నద్వినియోగ పర్చుకోవాలనికోరారు.

**బాధితులకు న్యాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

బాధితులకు న్యాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం జిల్లాలో నమోదు అయిన అట్రాసిటీ సంబంధిత కేసులపై చర్చించారు. 2015 సం.లో 1, 2018 సం?లో 2, 2019లో 4, 2020లో 4, 2021లో 52 మొత్తంగా 63 కేసులు నమోదయ్యాయని, ఈ కేసులు పరిష్కరించడంతో పాటు పరిహారం సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో పంచాయతీ రాజ్, పోలీస్, రెవెన్యూ, అటవీ, ఆరోగ్యం సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని అన్నారు., రాజస్వ మండల అధికారి ఈ మేరకు పర్యవేక్షించాలని, ఆయా మండలాల తహశిల్దార్ల సమన్వయంతో గ్రామసభల వివరాలు అందరికీ తెలిసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మగూడెం, దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బిక్కనగూడ, రామకృష్ణాపూర్, బెల్లంపల్లి, కన్నెపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసుల బాధితులకు జీ.ఓ.29 ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పునరావాసం అమలు చేయాలని తెలిపారు. నమోదైన కేసులపై పూర్తి స్థాయి విచారణ జరుపాలని, తప్పుడు కేసులు నమోదు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తప్పుడు కేసులు నమోదు చేయడం వల్ల నిరపరాధులకు నష్టం జరుగుతుందని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదేశించారు, కేసుల పరిష్కారంలో భాగంగా చేసే డి.ఎన్.ఎ. నివేదిక ఆలస్యం కాకుండా అధికారులు దృష్టి సారించాలని, ఎఫ్.ఐ.ఆర్. విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసు వారు తనకు తెలియజేయాలని , వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జైపూర్ ఎ.సి.పి.లు అఖిల్ మహాజన్, నరేందర్, బెల్లంపల్లి ఎ.సి.పి. ఎడ్ల మహేష్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వేణు, శ్యామలాదేవి, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.ఓ. దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఖాజా నజీమ్ అలీ అఫ్సర్, కమిటీ సభ్యులు జిల్లపెల్లి వెంకటేష్, రేగుంట లింగయ్య, బచ్చల అంజయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధం**

ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అధునాతన సౌకర్యాలతో జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రి రెండు వారాల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. 100 పడకలతో పాటు రోగుల సౌకర్యార్థం అదనంగా 30 పడకలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ ఆసుపత్రి ప్రారంభించడం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలకు వైద్య సేవలు మరింత వేగంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అరవింద్, టి.ఎస్.ఎం.ఐ.డి.సి. ఎ.ఈ. రమేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 100కు 97మార్కులు వేసి ఆశీర్వదించారు: జగన్

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు జిల్లా నందికొట్కూరు, బేతంచెర్ల, కడప జిల్లాలోని రాజంపేట, కమలాపురం, అనంతపురం జిల్లాలోని పెనుకొండ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగ్గా ఒక్క ప్రకాశం జిల్లాలోని దర్శి మినహా అన్ని మున్సిపాలిటీలను, నగర పంచాయతీలను వైసీపీ కైవసం చేసుకుంది. ఈ ఘన విజయంపై వైఎస్ జగన్ స్పందించారు.

## నాంపల్లి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :హైదరాబాద్ ధర్మపురి దత్తప్రభువు నాంపల్లి బాబా ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల 19న శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త తుమ్మలపల్లి అజయ్ బాబు తెలిపారు. మంగళవారం ఈ మేరకు బుధవారం సోమాజిగూడ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దత్తావతార లో ఆరో అవతారంగా వెలసిన శ్రీ నాంపల్లి బాబా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఉదయం నూతన వస్త్రాలంకరణ పుష్పాభిషేకం దత్త హొమం నిర్వహిస్తున్నామన్నారు సామూహిక సత్యనారాయణ వ్రతాలు అనంతరం అన్నదాన కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగుతుంది అని తెలిపారు రాత్రి హారతి సంధ్యా హారతి అనంతరం పల్లకి సేవ శేష హారతితో ఉత్సవాలు ముగుస్తాయని వివరించారు భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై బాబా ఆశీస్సులు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మరణించిన రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయము అందజేత



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 17 ప్రజాపాలన ప్రతినిధి : ఉప్పరిగూడ వ్యవసాయ సహకార సంఘం శేరిగూడ పరిధిలో ఇటీవల మరణించిన రైతులకు ఆర్థిక సహాయం అందజేసిన సహకార సంఘం పాలకవర్గం,మరియు బ్యాంక్ సీఈవో గణేష్ . మరణించిన వారు దూస పోచమ్మ భర్త బాలయ్య, ఏన్ను సుదర్శన్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి పాలకవర్గం చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు చెరో 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి పాలక వర్గసభ్యులు క్యామ శంకరయ్య , ఏదుళ పాండురంగా రెడ్డి , ఏదుళ్ల బంగా రెడ్డి, బొమ్మకంటి అశోక్, సుబ్బురి జంగయ్య , మేడిపల్లి పుల్లయ్య గుర్రం సుధాకర్ రెడ్డి , పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , శ్రీమతి నల్లోల పోచమ్మ , శ్కారింగ్ విశాల శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి ఆలయంలో డిసిసి అధ్యక్షులు కుంభం ప్రత్యేక పూజలు



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది: మండల పరిధిలోని వెంకటపురంలోగల శ్రీ మచ్చ గిరి లక్ష్మీనర్సింహా స్వస్మి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కళ్యాణం సందర్భముగా డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ వేడుకలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నుతి రమేష్ రాజు,వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాలనర్సింహ,ఎంపిటిసి సామ రాం రెడ్డి,బాల్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వైద్య, వైద్యేతర, సిబ్బందిని నియమించాలి

**సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాపాలన) : జిల్లాలో వైద్య, వైద్యే తర, సిబ్బందిని నియమించాలని, సిసిఐ ద్వారా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని, సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాలో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు సరైన వైద్యులు లేకపోవడం వలన జిల్లా లో ప్రజలకు వైద్యం అందడం లేదన్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో జిల్లా ఆస్పత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు లేకపోవడం వలన ప్రజలకు మెరుగైన వైద్యం అందక పోవడంతో, మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీనివలన కొంత మంది పేద ప్రజలు కార్పొరేట్ ఆస్పత్రిలో ఆర్థిక స్తోమత లేక ప్రాణాలు వదులుకున్న పరిస్థితి ఉందని, జిల్లాలో వివిధ మండలాల్లో సైతం వైద్య పోస్టులను భర్తీ చేయక మండలాలలో వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అతి ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు సిసిఐ ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించ లేదన్నారు. దీని మూలంగా దళారులు తక్కువ ధరకు రైతుల వద్ద పత్తి కొనుగోలు చేయడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా సి సి ఐ నో ప్రారంభించి రైతుల వద్ద పత్తి కొనుగోలు చేయాలని, అదేవిధంగా జిల్లాలో ఖాళీగా ఉన్న వైద్య, వైద్యేతర,సిబ్బందిని నియమించాలని, వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కుశన్న రాజన్న, కోట శ్రీనివాస్, ముంజం శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు అల్లూరి లోకేష్, దుర్గం దినకర్, ఆనంద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ, దళిత హక్కులను రక్షించాలి



విశాఖపట్నం, నవంబర్ 17, (ప్రజాపాలన బ్యూరో ) :విశాఖ జిల్లా లోని ఆదివాసీ, దళిత హక్కులను ప్రభుత్వం రక్షించాలని భారతీయ ఆదివాసీల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నడుతూరి రాంగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎ. మల్లికార్జున రావు ను కలిసి ఆదివాసీ, దళితుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మన్యం లో 2 వ నవోదయ విద్యాలయ సమితి పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు.,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 సైనిక పాఠశాలలో ఒక పాఠశాల విశాఖపట్నం మన్యం లో ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు.,గంజాయి సాగు నిర్మూలన,గిరిజన రైతులకు కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం లో మంజూరు చేసిన హార్టికల్చర్ ప్రాజెక్టు లో భాగంగా పసుపు విత్తనాలు పంపిణీ,చేయాలన్నారు.ఐటిడిఏ ద్వారా వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి విత్తనాలు,ఎరువులు, పురుగు మందులను సబ్సిడీ పై పంపిణీ చెయ్యాలని,గూడెం కొత్త వీధి మండల కేంద్రం నుండి సీలేరు పోవు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.మన్యం లో పాడైన రోడ్లు బాగు చెయ్యాలని,కాలువలు,ప్రవాహాలపై వేలాడే వంతెనలు తక్కువ ఖర్చు తో చేపట్టాలని,డిఎస్సీ నోటిఫికేషన్,బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కలెక్టర్ ను కోరారు కలెక్టర్ ను కలిసిన వారిలో దళిత నాయకులు జె.వి ప్రభాకర్,దళిత నాయకులు ఉన్నారు.

## కర్షకుడా కదం తొక్కుదాం కదలి రా...!



వికారాబాద్ బ్యూరో 17 నవంబర్ ప్రజాపాలన : ధాన్యం కొనుగోలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు గురువారం ఉదయం 18న పబ్లిక్ గార్డెన్ నుంచి ఉదయం 11 గంటలకు వ్యవసాయ కమిషనరేట్ వరకు నిరసన ప్రదర్శన కై ధారూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు, రైతులు పెద్దఎత్తున తరలిరావాలని ధాన్యం కొనేవరకు రెండు ప్రభుత్వాలపై దండ యాత్ర చేద్దాం అని ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి పిలుపు నిచ్చారు.

## సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి: డిఐఈఓ శ్రీధర్ సుమన్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17(ప్రజాపాలన) : జిల్లాలో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న కళాశాలల అధ్యాపకులు సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని జిల్లా మాధ్యమిక విద్య అధికారి (డిఐఈఓ) శ్రీధర్ సుమన్ ప్రిన్సిపాళ్ళను, అధ్యాపకులను, ఆదేశించారు. ఈ నెల 15 న పూర్తిస్థాయిలో బోధన ప్రారంభమైన ఈ సందర్భంగా కాగజ్ నగర్ పట్టణంలోని పలు కళాశాలల ను సందర్శించారు. బోధనా తరగతులను పాఠ్యాంశాల పద్ధతులను పరిశీలించారు. అధ్యాపకులతో మాట్లాడుతూ ఇంటర్ బోర్డ్ ఆదేశాల మేరకు సిలబస్ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. విద్యార్థులలో సామర్థ్యాలు పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలను ఎప్పటికప్పుడు సాధన చేయాలని విద్యార్థులకు సూచించారు. ఎస్టీ ఎస్సీ బీసీ కాలర్ షిప్ దరఖాస్తులను యాజమాన్యాలు త్వరగా సంబంధిత విభాగాలకు పంపించాలని, పెండింగ్లో ఉన్న దరఖాస్తులకు కళాశాలలే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## మానవతా దాతృత్వం చాటిన చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి



బాలాపూర్:నవంబర్17,ప్రజాపాలన(ప్రతినిధి : చేవెళ్ల వెళ్తుండగా మల్కాపూర్ స్టేజి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడిన ఆటో ను గమనించిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి. ఆటో లో ఉన్న వ్యక్తులకు ఏమన్నా గాయాలయ్యాయని తెలుసుకొని, ఆ సంఘటనలో గాయపడిన క్షతగాత్రులను 108 అంబులెన్స్ ను పిలిపించి వారికి తక్షణమే వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆ పరిధిలో ఉన్న పోలీస్ లకు ఫోన్ చేసి వైద్యం అందించాలని చెప్పారు. మానవతా చాటుకున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రంజిత్ రెడ్డి ని పలువురు అనుకున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



తన కూతుర్ని హత్య చేశారంటూ మృతురాలి తల్లి ఫిర్యాదుతన కూతురు మృతికి కారకులైన మహేష్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టిన ప్రజలువిచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ఎస్ఐ మధిర నవంబర్ 17 ప్రజాపాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబారు పేట గ్రామానికి చెందిన షేక్ సైదాబీ 32 ఫ్యానుకు ఉరేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆమెకు భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మృతిపై అనేక అనుమానాలను ఉన్నాయని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని అంబారుపేట ప్రజలు బుధవారం టౌన్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు దీనిపై టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ విచారణ చేసి సైదాబీ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మృతురాలు తల్లి మహమ్మద్ వాలియాభి మాట్లాడుతూ తన కుమార్తె సైదాబీని మధిర మండలం నిదానపురం గ్రామానికి చెందిన పగిడిపల్లి మహేష్ అనే యువకుడు కొంతకాలంగా తన కూతురు వెంటపడుతూ, ప్రేమిస్తున్నానని, కోరిక తీర్చమని వేధిస్తున్నారని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందని తాము ఎవరి దృష్టికి తీసుకు వెళ్లలేదని ఆమె తెలిపారు. పగిడిపల్లి మహేష్ తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు ఈనెల 16వ తేదీన సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆటోలో వచ్చి సైదాబీని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ఫ్యాన్కు చీరేతో ఉరి వేసి పరారైనట్లు ఆమె ఆరోపించారు. సైదాబీ నివాసంలో మహేష్ చెప్పులు కూడా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. దీనిపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి పగిడిపల్లి మహేష్ తో పాటు అతనికి సహకరించిన వారిపై హత్య కేసు నమోదు చేసి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఉపాధిహామీ పథకంలో కార్యదర్శులకు సిబ్బందికి అవగాహన



యాదాద్రి నవంబర్ 17 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రంలోని ఎంపీపీఓ కార్యాలయంలో బుధవారం రామన్నపేట, వలిగొండ మండలాలలోని పంచాయతీ కార్యదర్శులులకు, ఉపాధి సిబ్బందికి జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారికృష్ణారెడ్డి ఉపాధిహామీపనులపై అవగాహన కల్పించారు. అడిషనల్ పిడి శ్యామల,ఎంపీడిఓలు గీతారెడ్డి,జలందర్ రెడ్డి, ఏ పి ఓ లు శ్రీలక్ష్మి, వెంకన్న,ఎంపిఓ లు కేదారీశ్వర్, సత్యనారాయణ,పంచాతి కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి




మధిర నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడించటం జరిగింది.. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వడ్రాణపు మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌వెంట్ రెండేండ్లుగా చెల్లించడం లేదు. దీంతో దాదాపు రూ.3,100 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం దాదాపు 15 లక్షల మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు డబ్బులు కట్టకపోవడంతోసర్టిఫికెట్ ఇవ్వడం లేదు దీంతో విద్యార్థులకు ఉన్నత చదువులకు వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొందరు పేరెంట్స్ బయట అప్పు తెచ్చి కాలేజీ ఫీజులు కడుతున్నారు. తెచ్చిన అప్పులకు రోజురోజుకు వడ్డీ పెరిగిపోతోందని, సర్కార్ వెంటనే బకాయిలు విడుదల చేయాలని వారు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏటా సుమారు 12.5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకు రూ.2,400 కోట్లు అవసరమవుతాయి. 2019%--%20 అకడమిక్ ఇయర్ కు గాను రాష్ట్ర సర్కార్ సగం బకాయిలు కూడా చెల్లించలేదు. ఇంకా రూ.800 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. ఇక 2020%--%21కి సంబంధించి పూర్తిగా చెల్లించలేదు. విధ్యార్ధులకు స్కాలర్‌షివ్, ఫీజు రీయింబర్స్‌మెంట్ శాంక్షన్ చేసి, టోకెన్లు జారీ చేస్తున్నా అకౌంట్లలో మాత్రం డబ్బులు పడటం లేదు. మొత్తం రెండేండ్లకు కలిపి రూ.3,100 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని, అత్యధికంగా బీసీ సంక్షేమ శాఖలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. కేంద్రం ఎస్.సి,ఎస్.టి విద్యార్థులు ఉపకార వేతనాలు ఇచ్చే డబ్బులు కూడా ఇతర పథకాలు వాడుతున్నారు అని విమర్శించారు.. విద్యార్థులు చనిపోతున్నా కనికరం లేదు: స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ లో ఉండడంతో కాలేజీ బకాయిలు చెల్లిస్తేనే, సర్టిఫికెట్లు ఇస్తామని అంటున్నాయి. దీంతో డబ్బుల్లేక చాలామంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకొంత మంది ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు కాలేజీలోనే వదిలేసి పైచదువులు ఆపేస్తున్నారు. ఓవైపు కరోనా, మరోవైపు ఫీజులు రాకపోవడంతో రాష్ట్రంలో చాలా కాలేజీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తాసిల్దార్ కార్యాలయంలిముట్టడి అనంతరం ఎమ్మార్వోగా వినతిపత్రం అందించడం జరిగిందిలి.. ఈ సందర్భంగా ఎం ఆర్ ఓ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెట్టినా సర్టిఫికెట్స్ ఇవ్వక పోయిన, కళాశాలలో అనుమతించకపోయినా, కాలేజీలపై కఠిన చర్య తీసుకుంటామని కాలేజీ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, విద్యార్థులకు వచ్చే స్టైఫండ్ విద్యార్థులు స్టైఫండ్ తోనే విద్యను బోధించే విధంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇవ్వటం జరిగింది.. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి ఎం.ఈ.ఓ కూడా పాల్గొన్నారు.ఎమ్ ఆర్ ఓ విద్యాధికారి ఎం ఈ ఓ హామీ ఇవ్వటంతో విద్యార్థి నాయకులు విద్యార్థులు ముట్టడిని విరమించటం జరిగింది..



## శ్రీ మత్స్యగిరి ఆలయంలో మంత్రి జగదీశ్ రెడ్డి ప్రత్యేక పూజలు

యాదాద్రి నవంబర్ 17 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా3 వ రోజు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతంపలికారు.వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తోడ్కొని ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు.అనంతరం వేదపండితులు వారిని పులమాలలతో శాలువాలతో మెమోంటోతో సన్మాని%శీ%చి తీర్థప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి, మథర్ డైరీ ఛైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి,ఆలయ కార్యనిర్వాహన అధికారి రవికుమార్,ఆలయ కమిటీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కొత్త నర్సింహ, ఎంపిటిసి సామ రాం రెడ్డి, ఫైళ్ల రాజవార్ధాన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, కునపురి కవిత,మద్దెల మంజుల,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసిన డీఎస్పీ రత్నాపురం ప్రకాశ్



జగిత్యాల, నవంబర్, 17 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల్ తాళ్ల ధర్మారంలో కొద్ది రోజుల క్రితం జెపెల్లి నర్సయ్య అనే వృద్దుడి హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రత్నాపురం ప్రకాశ్ వెల్లడించినారు. డీఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ న వృద్ధున్ని కత్తితో మెడ కోసి వ్యవసాయ బావిలో పడేయగా విచారణ చేపట్టిన బీరు పూర్ పోలీసులు వృద్ధుడి హత్య చేయించింది ఆమె కూతురు సత్తవ్వగా గుర్తించామని, బర్ల గంగాధర్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్న సత్తవ్వ పథకం ప్రకారం హత్య చేశారని, వృద్ధుడి ఆస్తి కూతురికి ఇవ్వకపోటం, తమ అక్రమ సంబంధానికి అడ్డు ఉన్నాడనే కోపంతో ఈ హత్య చేసినట్లు వెల్లడించారు.

## మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ పరిశీలన: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 17 నవంబర్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా పరిధిలోని ఐదు స్టేషన్ల పరిధిలో మద్యం దుకాణాల కేటాయింపు కొరకు స్థానిక శ్రీ శక్తి భవన్ లో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ సెంటర్ను జిల్లా కలెక్టర్ నిఖిల ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహిస్తున్న పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని ఎక్సయిజ్ అధికారులకు ఆదేశించారు . జిల్లాలోని ఐదు స్టేషన్ల వారిగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తు దారులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా, బ్యాంకర్లు డిడి ల జారీ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడుగగా ఎలాంటి ఇబ్బందులు లేవని వారు కలెక్టర్ కు తెలియజేసినారు. జిల్లాలో యస్సి రిజర్వేషన్ క్రింద కేటాయించిన తొమ్మిది మద్యం దుకాణాలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ తో మాట్లాడుతూ గురువారం సాయంత్రం 5:00 గంటలతో దరఖాస్తుల స్వీకరణ ముగుస్తున్నందున, ఏలాంటి సమస్యలు లేకుండా పని పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 20న (శనివారం ) స్థానిక అంబేద్కర్ భావనంలో ఉదయం 11:00 గంటలకు డ్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బుధవారం సాయంత్రం వరకు ఐదు స్టేషన్ల పరిధిలో మొత్తం 255 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, తాండూర్ స్టేషన్ పరిధిలో మొత్తం 17 షాపులకు గాను 75, వికారాబాద్ లో 15 షాపులకు 56, పరిగిలో 12 షాపులకు 81, కొడంగల్ లో 08 షాపులకు 23, మోమిన్ పెటలో 06 షాపులకు గాను 20 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎక్సయిజ్ సూపరింటెండెంట్ వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ పల్లవి, ఐదు స్టేషన్ ల సిఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేవారే జర్నలిస్టులు:

### జనసేన పార్టీ మధిర ఇన్ చార్జ్ తాళ్లూరి డేవిడ్



బోనకల్, నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో బోనకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బానోతు శ్రీనివాసరావు, మంద సత్యానందం లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే వారే జర్నలిస్టులని, బోనకల్ ప్రెస్ క్లబ్ ప్రజల పక్షాన నిరంతరం వార్తలు రాస్తోందని వారిని అభినందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్ట్ సేవలను గుర్తించి సన్మానించిన జనసేన పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు ప్రజా పక్షం పవన్, ప్రధాన కార్యదర్శి మనం న్యూస్ మంద త్యానందం ,గౌరవ అధ్యక్షులు జీకే మీడియా బానోతు శ్రీను, కమిటీ సభ్యులు టైమ్స్ ఆఫ్ వార్త ఆంజనేయులు, %జ%6 వెలుగు గోపాలకృష్ణ, ప్రజా జ్యోతి యాలాద్రి, ప్రజా పాలనభూక్య శ్రీను, సమయ జ్యోతి మదర్ సాహెబ్, మోహన్ జ్యోతి నవీన్, మెట్రో నాగేశ్వరరావు, బ్రహ్మం, జనం సాక్షి వై శ్రీనివాసరావు, టీవీ ఎం వెలుగు బడే, ప్రజా కలం శ్యాంబాబు,న్యూస్ బూమ్ రామచంద్ర రావు, ప్రజా సాక్షి బాజీ షరీఫ్, జనసేన సభ్యులు జానీ, సాయి కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



బాలాపూర్:నవంబర్17,ప్రజాపాలన ( ప్రతినిధి : ఢిల్లీలో జరిగే (వచ్చే నెల 14న) మహాసభకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పూర్తి బాధ్యత తీసుకోవాలని రాగటి సత్యం మాదిగ పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ డిసెంబర్ 14 న విద్యార్థుల మహసభ కు రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ ఇన్చార్జి బోర్ర రవి మాదిగ ఆధ్వర్యంలో బుధవారం శంషాబాద్ తొండుపల్లి లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఎమ్మార్పీఎస్ జాతీయ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు రాగటి సత్యం మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ... వివిధ జిల్లాల నుండి విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున ఢిల్లీలో జరిగే మహాసభకు వచ్చే విధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ కృష్ణ, స్టేట్ %డ% సెంట్రల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు గండి కృష్ణ, రంగారెడ్డి జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మచ్చాద్రి లో అంగరంగ వైభవంగా మత్స్యగిరీశుని కళ్యాణం మహోత్సవం



యాదాద్రి నవంబర్ 17 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో బుధవారం వార్షిక బ్రహ్మోత్సవాలలో బాగంగా 4 వరోజు ఆగమ శాస్త్ర ప్రకారం అమ్మవారిని స్వామివారిని ఎదురుకోలు నిర్వహించి కళ్యాణ మహోత్సవ కైంకర్యం వేద పండితులు మంగలవాయిద్యాలు, మేళతాళాలు, బాజాబాజంత్రీల, మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవోపేతంగా కళ్యాణతంతు నిర్వహించారు.ఈ కళ్యాణ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి,డిసిసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కళ్యాణ వేడుకలను తిలకించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహన అధికారి రవికుమార్,ఎంపిపి నూతి రమేష్,వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాలనర్సింహ,ఆలయ కమిటీ చైర్మన్ ముద్దసాని కిరన్ రెడ్డి,సర్పంచ్ కొత్త నర్సింహ,ఎంపిటిసి సామ రాంరెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ యే మా లక్ష్యం సేవ యే మా మార్గం




మధిర నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు ఆర్ కే ఫౌండేషన్ రెడ్డి గార్డెన్ దగ్గర అనాధ ఆశ్రమం నందు కీర్తిశేషులు శ్రీమాన్ యర్రం చంద్రశేఖరం, ప్రొప్రైటర్ వైసి ప్రెస్ ఖమ్మం జ్ఞాపకార్థం వారి సతీమణి స్వరాజ్యలక్ష్మి ఆర్థిక సహకారంతో కూతురు అల్లుడు శ్రీమాన్ మిరియాల పద్మజా కాశీ విశ్వేశ్వర రావు సహకారంతో అనాధ ఆశ్రమంలో వికలాంగులకు వృద్ధులకు అనాధలకు “అన్నదాన” కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అనాధ ఆశ్రమంలో నివసిస్తున్న అభాగ్యులకు మతిస్థిమితం లేని వారికి అన్నదానం చేయడం ఈ “కార్తీకమాసంలో” తృప్తిగా ఉన్నదని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, చారుగుండ్ల లక్ష్మీనరసింహమూర్తి, యర్రా లక్ష్మణ్, బసవరాజు వాసుదేవరావు, కోమటి సుధాకర్, పబ్బతి రమేష్, మరియు ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ నిస్సి హరిణి వారి బృందం పాల్గొన్నారు

## రామలింగేశ్వర స్వామి గజ స్తంభ,విగ్రహ ప్రతిష్టాపన



యాదాద్రి నవంబర్ 17 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని ప్రొద్దటూర్ లో సుమారుగా 1100 సంవత్సరాల అతిపురాతన రాష్ట్ర కుట్ర రాజులు నిర్మించిన శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని పునర్నిర్మించి బుధవారం విశాఖ పీఠం ఉత్థరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానంద సరస్వతి స్వామివారి కరకముల చే ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆగమ శాస్త్ర ప్రకారం వేదపండితులు ఘనంగా నిర్వహించారు.ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లాపరిషత్ ఛైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి, మథర్ డైరీ ఛైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి, డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్తలు సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, బొల్లంపెల్లి ఇంద్రసేన రెడ్డి, పగడాల అశోక్, ఎంపిపి నూతి రమేష్ రాజు, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనర్సింహ, సర్పంచ్ గుడిసె నర్సమ్మ నర్సయ్య, ఎంపిటిసి గూడూరు వెంకట్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 18, నవంబరు 2021

## వరిపై ఎందుకింత పంతం?

'రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం', 'కోటి ఎకరాల్లో సాగునీటి కోసమే కాళేశ్వరం తదితర సాగునీటి ప్రాజెక్టులు', 'రైతు పక్షపాత ప్రభుత్వం మాది'... ఇవీ గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటలు. హుజూరాబాద్ ఎన్నికల్లో సర్వశక్తులూ ఒడ్డినా ప్రజలు ఘోరంగా ఓడించారనో, రాష్ట్రంలో బీజేపి పక్కలో బల్లెంలా తయారైందనో తెలియదు కానీ ముఖ్యమంత్రి ఇటీవల కాలంలో తరచు కోప్పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు ఇక ముందు వరి పండించకూడదు, వరి వేస్తే ఉరే లాంటి మాటలు మాట్లాడుతూ రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వరి పండిస్తే ఇకముందు ప్రభుత్వం కొనబోదని స్పష్టం చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అధికారుల ద్వారా రైతులపై ఒత్తిడి పెంచుతున్నారు. కోర్టు ఇలా రైతులపైన, విత్తన వ్యాపారులపైన ఒత్తిడి తెచ్చే వీలులేదని స్పష్టం చేయడంతో రైతులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. వరి పండించకూడదంటే మరి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి కాళేశ్వరం లాంటి పెద్దపెద్ద ప్రాజెక్టులు ఎవరికి లబ్ధి కోసం కట్టినట్లు? ఆరుతడి పంటలే పండించడానికైతే భారీ సాగునీటి ప్రాజెక్టులెందుకు? వరికి అనుకూలమైన భూముల్లో ఉన్నపళంగా ప్రత్యామ్నాయ పంటలు పండించాలంటే ఎలా? అంతేగాక కోతుల బెడద ఉన్న జిల్లాల్లో వరి తప్ప మిగిలిన ప్రత్యామ్నాయ పంటలు పండిస్తే రైతులు వాటిని ఎలా కాపాడుకుంటారు? భూసార పరీక్షలు చేయించకుండా, ఏ భూమిలో ఏ పంట పండుతుందో, ఆ పంటను ఎలా పండించాలో రైతన్నలకు సరైన శిక్షణనివ్వకుండా ఇలా నిర్బంధంగా పంట మార్పిడి చేయాలనడం ఏమిటి? ఇప్పటి దాకా వరి పండించిన భూముల్లో ప్రత్యామ్నాయ పంటలు వేయటం వల్ల పంట నష్టం వస్తే మరి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందా? అని రైతులు, రైతు సంఘాలు పెద్ద ఎత్తున ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. కేంద్రప్రభుత్వం దేశమంతా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మన రాష్ట్రంలో అమలు చేసినా బాగుండేదని, ఒకవేళ పంట నష్టపోతే పరిహారమైనా అందేదని రైతులు భావిస్తున్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాన్ని టీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్న రైతులు సైతం ఖండిస్తున్నారు. వారు ఇప్పటికే కొన్నిచోట్ల వరి నాట్లకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే గతంలో ఇలాగే సన్నవడ్లు మాత్రమే పండించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్బంధ వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తే రైతులు ప్రభుత్వాన్ని నమ్మి వాటినే పండించారు. కానీ చివరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. అంతేకాకుండా నిజామాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో బెల్లం తయారు చేయవద్దని, మక్కలు కూడా పండించవద్దని రైతులను ఆదేశించిన విషయాన్ని రైతన్నలు గుర్తుచేస్తున్నారు. ఇలా ప్రతిసారి ఫలానా పంట పండించకండి, ఫలానా పంటనే పండించండి అంటూ రాష్ట్రప్రభుత్వం పూటకో మాట చెబితే ఎలా అని వాపోతున్నారు. యాసంగిలో వరి పండిస్తే నూక ఎక్కువగా ఉంటుందని, దీంతో పారా బాయిల్డ్ రైస్ తప్పనిసరి అవుతుందని ముఖ్యమంత్రి అనడాన్ని రైతులు తప్పు పడుతున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలోని పలు ప్రాంతాల్లో పండించే గంగా కావేరీతో పాటు తెలంగాణ సోనా (షుగర్‌లెస్ రైస్) లాంటి రకాలు యాసంగిలో కూడా రా రైస్‌కు ఉపయోగకరంగా ఉండే అవకాశముందని, నూక తక్కువగా వచ్చే అవకాశముంటుందని, ఇలాంటి పంట రకాలకు ముందస్తుగా సన్నద్ధం చేస్తే బాగుంటుందని రైతులు అంటున్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన వ్యవసాయ విధానాన్ని రూపొందించకుండా రాత్రిపూట వచ్చిన ఆలోచనలను తెల్లారి నుంచే అమలు చేయాలనుకోవడం ఏమిటని రైతులు విస్తుపోతున్నారు. టీఆర్ఎస్ కంటే ముందు నుంచి పండిస్తున్న పంటలను ఇప్పుడు ఆపేయమనడం, కేంద్రప్రభుత్వం కొనడంలేదు కాబట్టి తామూ కొనబోమనడం రాష్ట్రప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడమే అవుతుంది. దశాబ్దాలుగా రాని వరి సమస్య ఇప్పుడు ఉన్నపళంగా ఎందుకొచ్చినట్టు? ఎఫ్‌సిఐ పారాబాయిల్డ్ రైస్ కొనబోమనడం ఇప్పుడు చెబుతున్న విషయం కాదు. భవిష్యత్తులో పారాబాయిల్డ్ రైస్ సరఫరా చేయబోమని ఎఫ్‌సిఐకి స్పష్టం చేసిన రాష్ట్రప్రభుత్వం, వాస్తవాలు చెప్పకుండా రైతులను పక్కదారి పట్టిస్తోంది. రా రైస్ కొనబోమని ఏ రోజూ కేంద్రప్రభుత్వం గానీ, ఎఫ్‌సిఐ గానీ చెప్పలేదు. రా రైస్ కోసం రైసు మిల్లర్లను సిద్ధం చేయాల్సిందిపోయి ఒక దశా దిశా లేకుండా రాష్ట్రప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రప్రభుత్వం ప్రతి క్వింటాలుకు మద్దతు ధర రూ.1960, మిల్లు ఛార్జి రూ.250, రవాణా ఛార్జీ రూ.250, హమాలి, సుతిలీ రూ.60, ఇతర ఖర్చులకు రూ.40 చొప్పున మొత్తం దాదాపుగా రూ.2560 ఇస్తోందని వారు వివరించారు. రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం ఏమిటని ప్రశ్నిస్తూనే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు రైతులు పండించే వరిని కేంద్రమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర విధానాలను అనాలోచితంగా తప్పు పడుతున్నారు, అనవసరంగా ధర్నాలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఇంత ఘర్షణకు కారణమైన బియ్యం కథ ఏంటో చాలామందికి తెలియదు. బియ్యంలో ప్రధానంగా రెండు రకాలుంటాయి. ఒకటి రా రైస్ (ముడి బియ్యం), రెండు పారా బాయిల్డ్ లేదా స్టీమ్ రైస్. మొదటి రకమైన రా రైస్‌లో మన శరీరానికి అవసరమైన పోషకాలుంటాయి. ఈ బియ్యంలో చేతులు పెడితే తెల్లటి పౌడర్ లాంటి పదార్థం అంటుతుంది. రైతులు నేరుగా మిల్లులో పట్టించే బియ్యం, రేషన్ షాప్‌లో ఇచ్చే బియ్యం ఈ రకానికి చెందినవని చెప్పవచ్చు. వీటిని కడిగితే తెల్లటి కలి (ద్రవం) వస్తుంది. కానీ వీటికి త్వరగా లక్కపురుగు, తెల్లపురుగు పడుతాయి. ఇవి త్వరగా అమ్ముడుపోకపోతే నష్టపోతామని రైస్ మిల్లర్లు, బియ్యం వ్యాపారులు వీటిని అమ్మడానికి అంతగా ఆసక్తి చూపరు. ఇవి చాలా రుచికరంగా ఉంటాయి. త్వరగా జీర్ణమవుతాయి. ఇక రెండో రకానికి చెందినవే పారా బాయిల్డ్ రైస్. ఇవి ఎక్కువ రోజుల పాటు నిలువ ఉంటాయి. ఏడెనిమిదేళ్ల నుంచి వీటి అమ్మకం విరివిగా పెరిగింది. అయితే తాము కొనే బియ్యం నిస్సారమైన పారాబాయిల్డ్ రైస్ అనే విషయం చాలామందికి తెలియదు. వీటిని కడిగినప్పుడు కలి (ద్రవం) లేత పసుపు రంగులో వస్తుంది. వీటిలో పోషకాలుండవు. అసంపూర్తిగా జీర్ణం కావడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యతోపాటు పోషకలోపాలు సంభవిస్తాయి. కాబట్టి దేశంలో వీటి వాడకం క్రమంగా తగ్గిపోతోంది. అందుకే ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న పారాబాయిల్డ్ లేదా స్టీమ్ రైస్‌ను కొనబోమని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి ఎఫ్‌సిఐ స్పష్టం చేసింది. అప్పుడు దానికి రాష్ట్ర సర్కారు కూడా సమ్మతించింది. మరి ఇప్పుడిలా అడ్డం తిరగడమేంటని బీజేపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. రైతులు వరిని మాత్రమే పండిస్తారు. తప్ప రా రైస్, పారా బాయిల్డ్ రైస్ అంటూ ప్రత్యేకంగా పండించరు. అయితే ఇక్కడే ఒక తిరకాసు ఉంది. అదేమిటంటే%--% రా రైస్ మిల్లులో క్వింటాలుకు 60 నుంచి 65 కిలోలు వస్తే పారాబాయిల్డ్ రైస్ 70 కిలోలకు పైగా వస్తుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ బియ్యం పట్ల ఆసక్తి కనబరుస్తున్నది. ఇది మిల్లర్లకు కూడా చాలా కలిసి వచ్చే అంశం కాబట్టి టీఆర్ఎస్ వారికి అనుకూలంగా వ్యవహరిస్తోంది. ప్రజల ఆరోగ్యం తెబ్బతింటుందని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వం పారా బాయిల్డ్ బియ్యాన్ని తొలగించడం లేదు, మిల్లర్లను నివారించడం లేదు. ఈ బియ్యం విషయంలో కేసీఆర్ సర్కార్ ఎందుకు ఇంత పట్టుదలకు పోతోందో ప్రజలకు అర్థం కావడం లేదు. హుజూరాబాద్‌లో ఓటమి నైరాశ్యంతో, అనవసరంగా కేంద్రాన్ని బద్నాం చేయాలనే దురుద్దేశంతోనే కేసీఆర్ ప్రజలను ఇబ్బందుల పాలుచేస్తున్నారని రైతులు భావిస్తున్నారు. రాజకీయాల కోసం రైతులను బలి పెట్టడం అన్యాయం.

# ఆర్థిక ఎమర్జెన్సీ అనివార్యమా?




ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ వసూళ్లు, పన్నులఆదాయంతో కేంద్ర గ్రాంట్లలో గణనీయమైన వృద్ధి ఉన్నా అది పరిపాలనకు సరిపోవడం లేదు. ఇతర ఆదాయవనరులు పూర్తిగా అడుగంటిపోవడంతో పాటు, పెరిగిపోతున్న అప్పులు ఏపీ ప్రభుత్వంలోని సీనియర్ అధికారుల్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు కొన్ని నెలలుగా విపరీతమైన ఒత్తిడికి గురవుతున్న వాస్తవం తెలిసిందే. అయితే ఆ ఒత్తిడి ఇప్పుడు అసంతృప్తితో పాటు ఆందోళనకు దారి తీస్తోంది. ఇటీవల ఆర్థికశాఖకు సంబంధించిన ఉన్నతస్థాయి అధికారుల సమావేశం ఒకటి జరిగిందని ఆర్థిక, వాణిజ్య వ్యవహారాల జాతీయ దినపత్రిక ఒకటి తెలిపింది. అందులో అధికారులు ఆవేశంగా వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఆంధ్ర ప్రజలు ఆందోళన చెందే విధంగా ఉన్నాయి. నిజానికి తాజా ఆర్థిక పరిస్థితిని విశ్లేషించి, భవిష్యత్తును అంచనా వేయడం కోసం జరిగిన ఆ సమావేశం వాడీ వేడిగా సాగిందని ఆ జాతీయ దినపత్రిక కథనం సారాంశం. దారుణమైన అంశం ఏమిటంటే విశ్లేషించడం కోసం జరిగిన ఆ సమావేశం ఆర్థికవ్యవస్థ ఎంతకాలంలో కుప్పకూలబోతుందనే కాలపరిమితిని అంచనా వేసే స్థాయిలో జరిగింది! 'ఆంధ్రప్రదేశ్' ఆర్థికపతనం ఖరారైపోయింది, అయితే ఎప్పుడు అనేది 'ప్రశ్న' అని ఆ శాఖలోని సీనియర్ అధికారి ఒకరు ఒకింత అసహనంతో కూడిన వాస్తవాన్ని స్పష్టంగా చెప్పేశారట. నిజానికి రాష్ట్ర రెవెన్యూ లోటు ఆందోళనకరంగా 662.80 శాతం పెరిగింది. ఒకరకంగా ఇదే ఆల్ టైమ్ రికార్డుగా చెప్తున్నారు. అదే సమయంలో ద్రవ్యలోటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో 107.79 శాతంగా నమోదైంది. ఈ తిరోగమన పరిణామాలు ఏ రకంగాను వాంఛనీయం కాకపోగా ప్రమాదకరం కూడా. రోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 37 వేల కోట్ల రూపాయలు రుణాన్ని తెస్తామని ప్రభుత్వం బడ్జెట్‌లో పేర్కొంది. కానీ మొదటి ఆరు నెలల కాలంలోనే సుమారు 40 వేల కోట్ల రూపాయల అప్పు చేసేశారు. వసూళ్ల విషయానికొస్తే, మొదటి అర్ధభాగంలో రెవెన్యూ వసూళ్లు 65 వేల కోట్ల రూపాయలకు చేరాయి. గత ఆర్థికసంవత్సరం మొదటి అర్ధభాగంలో రెవెన్యూ వసూళ్లు 20 వేల కోట్ల రూపాయలు మాత్రమే నమోదయ్యాయి. ఇది ఒకరకంగా వేగవంతమైన వృద్ధికి సూచిక అని చెప్పొచ్చు. మరోవైపు పన్నుల వడ్డనతో రాష్ట్రప్రభుత్వం ప్రజల నుంచి విపరీతంగా వసూళ్లు చేసిందని గణాంకాలు చెబుతున్నాయి. ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగాలను పోల్చినప్పుడు గత ఏడాది 15 వేల కోట్ల రూపాయలుగా ఉన్న పన్ను ఆదాయం ఈ ఏడాది 45 వేల కోట్ల రూపాయలు ఎగబాకిందంటే ప్రభుత్వం ప్రజల నుంచి పన్నులను వసూళ్లు చేయడంపై ఎంతగా దృష్టి పెట్టిందో అర్థం చేసుకోవచ్చు. కేంద్రం కూడా అన్ని రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా గ్రాంట్లను బాగా పెంచింది. గత ఏడాది కేవలం 4 వేల 4 వందల 38 కోట్లుగా ఉన్న కేంద్ర గ్రాంట్ ఈ ఏడాది 18 వేల 117 కోట్లుగా ఉ ందంటే ఎంత ప్రోత్సాహం ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికరంగ బాగోతంలో అత్యంత బాధాకరమైన కోణం ఏమైనా ఉందంటే అది పెట్టుబడి కోణం. ఆర్థిక సంవత్సరం అర్ధభాగాలతో పోల్చినప్పుడు గత ఏడాది కంటే ఈ ఏడాది ఇంకా 2 వేల 500 కోట్లు తక్కువగా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చేశారు. 2 లక్షల కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రభుత్వం ఈ ఏడాది మొదటి 6 నెలల కాలానికి కేవలం 6 వేల 4 వందల 20 కోట్ల రూపాయలు మాత్రమే అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చు చేసిందంటే జగన్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ఇస్తున్న ప్రాధాన్యం ఏమిటో అర్థమైపోతోంది. అసలు బడ్జెట్‌లో ప్రతిపాదించిన 30 వేల 5 వందల కోట్ల పెట్టబడి వ్యయాన్ని ప్రభుత్వం పూర్తిగా మరచిపోయిందేమోననిపిస్తోంది. 'మేము అభివృద్ధి కార్యక్రమాలను పక్కన పెట్టేసి నగదు బదిలీ సంక్షేమ పథకాలపైనే పూర్తిగా దృష్టి పెట్టాం' అని ఆర్థిక అధికారి ఒకరు కుండబద్దలు కొట్టారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరం రెండో ఆరునెలల కాలంలో జరగకూడనిది ఏదో జరగబోతుందని ఆర్థికశాఖ అధికారులు భయపడుతూనే ఉన్నారు. వారు భయపడినట్లుగానే రెండ్రోజుల క్రితం పిడుగులాంటి వార్త వినాల్సి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనపు రుణం తీసుకునే అర్హత కోల్పోయిందని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణతో పాటు మరో 6 రాష్ట్రాలకు మాత్రమే అదనపు రుణం తీసుకునే అవకాశం ఉందని కేంద్రం తేల్చి చెప్పింది. ఈ క్రమంలో కొందరు మాట్లాడుతున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. 'అదనపు రుణం తీసుకునే అర్హతను ఇంకా చాలా రాష్ట్రాలు కోల్పోయాయి కదా ?' అని వితండవాదం చేస్తున్నారు. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటున్నారు తప్ప అసలే అప్పుల ఊబిలో కూరుకుపోయి జీతాలు, పెన్షన్లు కూడా ఇవ్వలేని స్థితిలో ఉన్న ఏపీకి అప్పులు కూడా పుట్టకపోతే పూట గడిచేది ఎలా..? అనే కనీస స్పృహ లేకుండా వాదిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఎన్‌పీఏగా ప్రకటించాల్సి వస్తుందని రీజనల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ ఇటీవల చేసిన హెచ్చరికను కూడా జగన్ వీరభక్తులు చాలా కన్వీనియంట్‌గా విస్మరిస్తున్నారు. ఈ విషయాలన్నిటినీ పక్కదోవ పట్టించడానికి జగన్ ప్రభుత్వం కొత్త సమస్యలు సృష్టించి ప్రజల దృష్టిని, మీడియా దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోంది. ఆ విషయం ఇప్పుడిప్పుడే అన్ని వర్గాలకు అర్థమవుతోంది. అయితే అందరికీ అర్థమై విశ్లేషించుకునేలోగా జరగాల్సిన వినాశనం జరిగిపోతుందేమో.. అనే ఆందోళన ఆర్థికవేత్తల నుంచి వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాష్ట్రపతి పాలన పెట్టాలని తెలుగుదేశం పార్టీ, ఇతరులు, డిమాండ్ చేయడం రాజకీయ ఒత్తిడిని పెంచి, ప్రభుత్వాన్ని ఎండగట్టడం కోసమేనని అందరికి తెలుసు కానీ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత, అవసరం కేంద్రంపై ఉన్నప్పటికీ అది అత్యవసర పరిస్థితి వరకు దారి తీస్తోందా? అన్నదే ప్రశ్న..! అలా జరగాలని కూడా ఎవరూ కోరుకోవడం లేదు. అయితే పూర్తిగా పతనం అంచుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జవసత్వాలు కల్పించడానికి కేంద్రం సత్వరచర్యలు చేపట్టాల్సిన అవసరమైతే స్పష్టంగా కనిపిస్తోంది. అదనపు అప్పులు చేయడానికి అర్హత కోల్పోవడం, ఎన్‌పీఏగా ప్రకటిస్తామనే హెచ్చరికలు లాంటి పరిణామాలు బహుశా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక తరగతి హోదా ఇవ్వడానికి వనికొస్తాయేమో కూడా కేంద్రం పరిశీలించాలి. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు, ప్రజలు కూడా ఈ దిశగా ఆలోచించాల్సిన అసలైన సమయం కూడా ఇదేనేమో..!

# సైద్ధాంతిక సమరంగా యూపీ పోరు

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో విజయంతో 2024 సార్వత్రిక పోరులో మన విజయానికి ద్వారాలు తెరుచుకుంటాయి. నేను కేవలం బిజెపి గెలుపు గురించి మాట్లాడడం లేదు. ఇవి సాధారణ ఎన్నికలు కావు. ఈ ఎన్నికలు దేశాన్ని ముందుకు తీసుకువెళ్లి దేశ గౌరవాన్ని నిలబెట్టే ఎన్నికలు. దేశాన్ని ఆర్థిక శక్తిగా మార్చేందుకు తోడ్పడే ఎన్నికలు. మనలో ప్రతి వ్యక్తీ 60మందిని ప్రభావితం చేసి బిజెపికి ఓటు వేయించాలి. ప్రతి కార్యకర్తా కనీసం మూడు కుటుంబాల నుంచి ఓట్లను సాధించాలి. బూత్ జీతాతో యుపి జీతా (పోలింగ్ బూత్ స్థాయిలో గెలిస్తే యూపీని గెలిచినట్లే)' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత వారం వారణాసిలో పార్టీ కార్యకర్తలు, నేతలతో మాట్లాడుతూ అన్నారు. 403 అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, బిజెపి జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జిలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పోలింగ్ బూత్‌లను బలోపేతం చేయాలని, అసెంబ్లీ సీట్లను పార్టీకి అనుకూలంగా మార్చడంలో పన్నా ప్రముఖ్‌ల పాత్ర బలంగా ఉంటుందని అమిత్ షా స్పష్టం చేశారు. '300 సీట్లకు పైగా మనం గెలిచితీరాలి' అని ఆయన చెప్పారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి మూడునెలల ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా రంగంలోకి దిగారంటేనే భారతీయ జనతా పార్టీకి ఈ ఎన్నికలు ఎంత ప్రాధాన్యం గలవో అర్థమవుతోంది. 2014లో నరేంద్రమోదీ ప్రధాని కావడానికి ప్రధానంగా ఉత్తరప్రదేశ్‌లో ఫలితాలు తోడ్పడ్డాయి. అంతకు కొద్ది రోజుల ముందే అమిత్ షాను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించడమే కాకుండా ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఇన్‌చార్జిగా కూడా నియమించారు. 2014 ఎన్నికలు అమిత్ షా జీవితంలో అత్యంత కీలకమైనవి. బిజెపి భవిష్యత్‌ను, మోదీ భవిష్యత్‌ను నిర్ణయించిన ఎన్నికలవి. 2009 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రీయ లోక్‌దళ్‌తో కలిసి పోటీ చేసినప్పటికీ బిజెపికి కేవలం 10 సీట్లే వచ్చాయి. ఆ పార్టీ కంటే కాంగ్రెస్‌కు ఎక్కువగా, 21 సీట్లు వచ్చాయి. ఆ తర్వాత మూడేళ్లకు 2012లో జరిగిన యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి కేవలం 47 అసెంబ్లీ సీట్లు వచ్చాయి. 2009లో బిజెపి 17.5 శాతం సీట్లు రాగా 2012కు ఆ సీట్ల శాతం 15కు పడిపోయింది. వరుస పరాజయాలతో బిజెపి పూర్తిగా ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. వాజపేయి లాంటి నేతల ప్రభావం పూర్తిగా క్షీణించిపోయింది. ఈ పరిస్థితుల్లో అమిత్ షా యూపీ ఎన్నికల బాధ్యత స్వీకరించారు. నిజానికి ఒక హత్యకేసులో సుప్రీంకోర్టు అమిత్ షాను గుజరాత్‌లో అడుగుపెట్టకూడదని ఆదేశించినప్పుడు యూపీ ఆయన భావి ప్రణాళికకు వేదికగా మారింది. 2010-12 సంవత్సరాల మధ్య ఆయన అత్యధిక సమయం ఉత్తరప్రదేశ్‌లో ప్రజల మధ్యే గడుపుతూ పార్టీ బలాబలాలను నిశితంగా అధ్యయనం చేశారు. 2010లో ఒక గుజరాత్ ఎమ్మెల్యేగా ఆయన తొలిసారి వారణాసి సందర్శించారు. 2012లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు ఆయన ప్రేక్షకుడుగానే ఉండిపోయారు. సరిగ్గా ఏడాది తర్వాత ఆయన యూపీ లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌చార్జిగా లక్నోలో అడుగుపెట్టి పార్టీ కార్యాలయంలో తన ఆఫీసును ఏర్పర్చుకున్నారు. రాష్ట్రమంతటా 4లక్షల మంది అంకితభావం కల కార్యకర్తల్ని తయారు చేశారు. ప్రతి ఒక్కరికీ మొబైల్ ఫోన్ ఇచ్చి పార్టీ కాల్ సెంటర్లతో నిత్యం సంబంధం ఏర్పర్చుకోమన్నారు. మొత్తం 52 జిల్లాల్లో 93 వేల కిలోమీటర్ల మేరకు పర్యటించారు. కేంద్ర కంట్రోల్‌రూమ్ ద్వారా అమిత్ షా ప్రతిరోజూ నివేదికలను తెప్పించుకుని అధ్యయనం చేసేవారు. బూత్‌స్థాయి కార్యకర్తలతో తానే మాట్లాడేవారు. సామాజిక, కుల వర్గ, సమీకరణల ఆధారంగా పార్టీని బలోపేతం చేసే ప్రక్రియ ప్రారంభించారు. జాతవేతర దళితులు, యాదవేతర బీసీలపై దృష్టి కేంద్రీకరించారు. బఘేల్, చౌహాన్, రాజ్‌భర్, మౌర్య, మాలి, నిషాద్ మొదలైన 20 కులాలను గుర్తించి అప్నాదళ్ వంటి చిన్న చిన్న పార్టీలతో పొత్తు కుదుర్చుకోవాలని నిర్ణయించారు. అన్నిటికన్నాపెద్ద మాస్టర్ స్ట్రోక్ %--% నరేంద్రమోదీని వారణాసి నుంచి పోటీ చేయించేందుకు ఒప్పించడం. తద్వారా మోదీ ప్రభంజనాన్ని, కొత్త హిందుత్వ గాలిని సృష్టించగలమని గ్రహించారు. 'హర్ హర్ మోదీ, ఘర్ ఘర్ మోదీ, అబ్ కీ బార్- మోదీ సర్కార్' వంటి నినాదాలను రూపొందించారు. 2014 మే 16న ఫలితాలు వెలువడినప్పుడు యూపీలో బిజెపి 71 సీట్లను సాధించి ప్రతి ఒక్కరినీ దిగ్భ్రాంతి పరిచింది. గతంలో ఎన్నడూ లేనంతగా బిజెపికి 42.3 శాతం ఓట్లు లభించాయి. ఒకప్పటి రామ్ ప్రభంజనాన్ని కూడా మోదీ ప్రభంజనం అధిగమించింది. ఈ విజయంతో అమిత్ షా భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎంపికయ్యారు. ఆ తర్వాత మూడేళ్లకు 2017లో యూపీలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అప్పటికి యోగీ ఆదిత్యనాథ్ రంగంలో లేరు. గోరఖ్‌పూర్ ఎంపీగా మాత్రమే ఉన్నారు. నిజానికి కేంద్రంలో మోదీ ప్రభుత్వం తీసుకున్న పెద్దనోట్ల రద్దు వంటి నిర్ణయాలు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ప్రతికూలంగా మారతాయని ప్రతి ఒక్కరూ భావించారు. కాని పెద్దనోట్లతో నల్లధనం పోగేసిన ధనికులపై యుద్ధం ప్రకటించామని మోదీ చేసిన ప్రకటనలను నమ్మిన ప్రజలు మాయావతి, ములాయం లాంటి వారి బొక్కసాలకు గండికొట్టారని గ్రహించలేక పోయారు. రాష్ట్రమంతటా అమిత్ షా పరివర్తన యాత్రలు నిర్వహించారు. 2017 మార్చి 11న ఫలితాలు వెలువడ్డాయి. బిజెపి 41.5 ఓట్ల శాతంతో మొత్తం 325 అసెంబ్లీ సీట్లను సాధించింది. త్రిపుల్ తలాఖ్ నిషేధం వంటి కీలక నిర్ణయాలు ప్రకటించినప్పటికీ, ఒక్క ముస్లింకు కూడా సీటు ఇవ్వకుండా ముస్లిం మెజారిటీ సీట్లలో కూడా బిజెపి గెలుపు కైవశం చేసుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ యూపీలో ఇదే ఊపు కనపడింది. ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు సమాజ్‌వాది పార్టీ, బహుజన సమాజ్ పార్టీ ఏకమయ్యాయి. 'పర్ అగర్ ఆనా హైతో ఆజాయే. దేఖ్ లేంగే' (వారు కలిసి మా మీదకు రానివ్వండి. చూసుకుంటాం) అని అమిత్ షా సవాలు విసిరారు.

# మధిర మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన మున్సిపల్ చైర్మన్



మధిర నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి : ఈరోజు మున్సిపాలిటీ నందు 17, 18 వార్డులలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని సమన్య పూర్వకంగా ఉన్నవార్డ్ లలో స్పెషల్ డ్రైవ్ అనేది అవసరమని భావించి, ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది, అదేవిధంగా ప్రస్తుతం మలేరియా డెంగ్యూ కాలం కాబట్టి ఎప్పటికప్పుడు మున్సిపాలిటీ తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉన్నదని, అంతేకాకుండా ప్రజలు కూడా తమ చుట్టూ ఉన్న ప్రాంగణాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకుని ఎక్కడా కూడా నిలువ నీళ్లు ఉండకుండా చూసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో 18 వార్డ్ కౌన్సిలర్ గారికి రజని , 17వ వార్డు కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర రావు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొంశెట్ పల్లి గ్రామం ఆకస్మిక తనిఖీ

### ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్



వికారాబాద్ బ్యూరో 17 నవంబర్ ప్రజాపాలన : గ్రామ పంచాయతీకి చెందిన 34 రిజిష్టర్లు, ఉపాధి హామీ పనులకు సంబంధించి 7 రిజిష్టర్లను తనిఖీ చేశామని మర్పల్లి మండల ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్ అన్నారు. బుధవారం మర్పల్లి మండల పరిధిలో గల కొంశెట్ పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామాభివృద్ధి పనుల రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ క్యాష్ బుక్, జనన మరణాల రిజిష్టర్లను వెంట వెంటనే అప్ డేట్ చేయాలని కార్యదర్శి అనితకు సూచించారు. లేబర్ రిపోర్ట్ బుధవారం ఎంత మందికి ఉపాది కల్పించారని అడిగి తెలుసుకున్నారు. 31 మంది ఎంఎల్ ఏపిలో చేస్తున్నారని కార్యదర్శి అనిత తెలిపిందన్నారు. 30 మంది ఖచ్చితంగా ఉండే విధంగా చూడాలని లేని ఎడల చర్య తీసుకొనబడునని హెచ్చరించారు. పెన్షన్లు ఎంత మందికి ఇస్తున్నారని తెలుసుకున్నారు. 33 మంది ఉన్నారని వారి ఫింగర్ ప్రింట్ రావడం లేదని కొంత మంది నడవడానికి లేవలేని పరిస్థితిలో ఉన్నారని నాగలత తెలిపారు. ఆధార్ మీ సేవలో ఫింగర్ ప్రింట్ ఇచ్చి బ్రేడ్ రైజర్ తగ్గించాలని సూచించారు. ఫింగరు ప్రింట్ తోనే ఇవ్వాలని ఎంపీడీఓ వెంకట్ రాం గౌడ్ కార్యదర్శిని నాగలత ని అదేశించామని పేర్కొన్నారు. లేవలేని స్థితిలో ఉన్నవారికి కార్యదర్శి పోస్ట్ డీపీఎం ఇంటికి వెళ్లిపంపిణీ చేయాలని తెలిపారు. తదుపరి క్రిమిటోరియం దగ్గర ట్యాంక్ ఫిట్ చేసి వాటర్ ఉండే విధంగా చూడాలని సెరిగేషన్ గేషన్ షెడ్ మరియు , నర్సరీ విజిట్ చేయనైనదని స్పష్టం చేశారు. నర్సరీలో ఈ సంవత్సరం మొక్కలు పెంచుటకు బ్యాగులు రెడీ చేసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలకు నీరు అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనిత , డిపిఎం నాగలత పాల్గున్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన తెరాస నాయకులు



సారంగాపూర్, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) సారంగాపూర్ మండల కేంద్రంలోని తెరాస నాయకులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మంగళవారం రోజున సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దగ్ధం చేయడంతో దానికి నిరసనగా బుధవారం రోజున మండల కేంద్రంలో తెరాస నాయకులు ప్రతీకారం తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి ఎంపీటీసీలు జోగినపల్లి సుధాకర్ రావు భూక్య లావణ్య సర్పంచులు గుర్రాల రాజేందర్ రెడ్డి అరే లక్ష్మీ పల్లపు వెంకటేష్ బేక్యం జమున ప్యాక్స్ చెర్మన్లు ఏలేటి నర్సింహారెడ్డి మల్లారెడి మండల్ రైతుబందు కన్వీనర్ కోల శ్రీనివాస్ తెరాస నాయకులు తోడేటి శేఖర్ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ గ్రామ హమాలి సంఘ అధ్యక్షులుగా శ్రీనివాస్



జగిత్యాల, నవంబర్ 17 ( ప్రజాపాలన ప్రతినిధి): సిరికొండ గ్రామ హమాలి సంఘము అధ్యక్షులుగా నక్క శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కట్ట అంజయ్య లను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సంబు కొమురయ్య బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. సంబు కొమురయ్య మాట్లాడుతూ సంఘం ఉపాధ్యక్షులుగా జక్కుల సత్తయ్య, కోశాధికారిగా అల్లే గట్టయ్య, కార్యవర్గ సభ్యులుగా పంచిక తిరుపతి, కప్ప రాజేందర్, కసాడీ చంద్రన్న, అల్లే కొమురయ్య, అంజయ్య, అనిల్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల శాఖ అధ్యక్షులు పంచిక లక్ష్మణ్ తోపాటు పలువురు ఉన్నారు.

# టీఆరెస్, బిజెపి రెండూ పార్టీ లు తోడు దొంగలే

### కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణా రాష్ట్రము లో రైతులు భారత దేశ రైతులు నరేంద్ర మోడీ కేసీఆర్ ల ప్రమేయం ఉన్న గుజరాత్ కు చెందిన ఆధాని అంబానీల చేతుల్లో మోసపోతున్నారుమోడీ కేసీఆర్ ల మధ్య కుదిరిన చీకటి ఒప్పందం లో భాగంగానే మోడీ తెచ్చిన రైతు వ్యతిరేకనల్ల చట్టాల పైన గుట్టు చప్పుడు కాకుండా కేసీఆర్ మద్దత్తు ఇచ్చాడు తెలంగాణా లో భారత దేశం లో రైతులపరిస్థితి ఆగం కావడనికి వీళ్ళు తెచ్చిన ఈ నల్ల చట్టాలు కారణం సమస్యలు తీర్చాలి సిన కేసీఆర్ బండి సంజయ్ లు ధర్నాలు చేస్తాము అని చెప్పి వారి చేతకాని తనాన్ని బయటపెట్టుకో ని ప్రజల దృష్టిలో దోశులు అయ్యారు అరవింద్ గారు పసుపు పంటకు మద్దత్తు ధర ఇప్పిస్తా చెరుకు ఫ్యాకటరి స్వంత నిధుల తో ప్రారంభం చేస్తా అని రాసి ఇచ్చిన బాండ్ పేపర్ హామీలు ఏమయ్యాయి.గత 70సంవత్సరాలనుండి కాంగ్రెస్ ప్రభుత్వం దేశం లో రాష్ట్రము లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసింది రైతు రాజ్యం అంటే ఇలాగే ఉండాలి అన్న పాలనచేసింది కాంగ్రెస్ పార్టీ వర్షాకాలంలో రైతులు పండించిన ధాన్యం రా రైస్ గాను వేస%శీ%గి లో బాయ్ల్డ్ (ఉప్పుడు బియ్యం )గా ఉపయోగపడతాయ్ ఇది భారత దేశం లో అందరికి తెలిసిన విషయం అయితే మన స్థానిక పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మాత్రం కేంద్రం బాయ్ల్డ్ రైస్ కోసం రబీ లో వడ్లు కోనము అని చెప్పడం రాష్ట్రము కొనాలి అని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ధర్నా చేయడం రాష్ట్రము లోపండించిన పంట ప్రతి గింజ కొంటాం అని చెప్పిన టీఆరెస్ ప్రభుత్వం ధర్నాలు చేయడం ప్రజలను మోసం చేయడం కాదా రెండు అధికారపార్టీలు ధర్నాలు చేస్తే మరి ధాన్యం ఎవరు కొనాలి ఇప్పటికైనా రెండు పార్టీలు రాజకీయ ఎత్తు గడలు మాని రైతులను ఆదుకోవాలి కేంద్రం కొత్తగా తెచ్చిన రైతు వ్యతిరేకనల్ల చట్టాలు వెంటనే రద్దు చేయాలి.

# నవంబర్ 26న తెలంగాణ సంస్కృతి డెమో



వికారాబాద్ బ్యూరో 17 నవంబర్ ప్రజాపాలన : జీవిత గమ్యానికి సాధించాలనే లక్ష్యం ప్రతి మనిషికి ఉండాలి. సమాజంలో మానవ విలువలతో గౌరవ ప్రదంగా బతికేందుకు ఒక నిర్దేశాన్ని నిర్ణయించుకోవాలి. నలుగురికి ఆదర్శంగా నిలబడలేకపోయినా, కనీసం తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకోవాలి. ఒక ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఎల్లప్పుడు వడ్డించిన విస్తరిలా జీవితం ఉండదు. ఎన్నో ఆటుపోటులను అధిగమించాల్సి ఉంటుంది. మన లక్ష్యం మంచిదైనప్పుడు ఎన్ని ఆటంకాలైనా ఎదురించే దృఢ సంకల్పం తోడుంటుంది. కృషి ఉంటే మనుషులు రుషులవుతారని అన్నారు స్వీయానుభవజ్ఞులు. ఆ కోవలోకి వచ్చిన వ్యక్తే ఎకెఆర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకుడు బి వి రమణ. సామాజిక స్పృహతో ఎందరెందరో జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపడానికి అహరహం పరితపిస్తున్నాడు. అది కేవలం విద్య ద్వారానే సాధ్యమని నిరూపించి ఆదర్శంగా నిలుస్తున్నాడు. శ్రమయే వర్థతే విద్య అను నానుడిని అక్షరాలా నిజం చేస్తున్నాడు. నిరుద్యోగుల పాలిట కల్ప వృక్షంగా నిలవాలని తాపత్రయపడుతున్నాడు. నిరుద్యోగార్థుల ఆశాజీవిగా కొండంత అండగా నిలుస్తున్నాడు. నవంబర్ 26 శుక్రవారం రోజున తెలంగాణ సాహిత్యంలో భాగంగా తెలంగాణ సంస్కృతిని అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, మన భాష, యాసను మరిచిపోతున్న నేటి సమాజానికి తన వంతు ప్రయత్నం చేయాలనుకుంటున్నారు ప్రముఖ విషయ నిపుణులు డాక్టర్ శ్రీనివాసాచారి. తెలంగాణ పండుగలు, తెలంగాణ జాతరలు, తెలంగాణ ఉద్యమ పాటలు, తెలంగాణ సినిమా పాటలు, తెలంగాణ వంటకాలు, తెలంగాణ ఆటలు వంటి ఎన్నో అత్యుత్తమ అంశాలను విడమరిచి పూసగుచ్చినట్లు వివరించనున్నారు డాక్టర్ శ్రీనివాసాచారి. జీవితంలో స్థిరపడి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడాలనుకునే ప్రతి నిరుద్యోగార్థి ఈ డెమో క్లాసును వినడానికి త్వరపడండి. 26 నవంబర్ 2021 శుక్రవారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. శివరాంనగర్ లోని శ్రీ హనుమాన్ దేవాలయం పక్కన గల ఎకెఆర్ స్టడీ సర్కిల్ లో వ్యవస్థాపకుడు బి వి రమణ మంచి అవకాశాన్ని కల్పించారు. ఆలస్యమైతే ఆశాభంగం అవుతుంది. ఉద్యోగ సాధనకు ఉపయోగపడే మంచి విషయ టిప్స్ ను నిరుద్యోగార్థులు కోల్పోరాదని ఆశిద్దాం.

## అసంబద్ధ దస్తావేజులను రద్దు చేయాలని కలెక్టరుకు ఫిర్యాదు




కోరుట్ల, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలోని సర్వే నంబర్ 1371 లో జాతీయ రహదారికి సమీపంలో లయన్స్ క్లబ్ వాటర్ ప్లాంట్ కు దగ్గర ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న,ఇతరులు సైతం యాజమాన్య హక్కులు కలిగిన స్థలములో అనుమతులు లేని అక్రమ నిర్మాణం జరుగుతున్న టీన్ షెడ్ నిర్మాణంపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణం కొంత భాగమును కూల్చి పనులు ఆపి వేయగా యజమాని పెద్ద కుమారుడు యజమాని పేరున హైకోర్టును ఆశ్రయించి హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి తాను నిర్మించుకున్న/ నిర్మిస్తున్న నిర్మాణమును కూల్చవద్దని స్టేటస్కో ఉత్తర్వులను తీసుకొని వచ్చిన దాదాపు ఇరవై రోజుల తర్వాత అక్రమ టీన్ షెడ్ నిర్మాణము ఉన్న స్థలమును ఖాళీ స్థలముగా చూపిస్తూ కోరుట్ల సబ్ రిజిస్ట్రార్ ద్వారా కొత్తగా దాన దస్తావేజును 3971/2021 విస్తీర్ణము:405.32చ.గజముల భూమిని మరియు 3972/2021 విస్తీర్ణము:130.67 చ.గజములను అసంబద్ధ రీతిలో అక్రమంగా దస్తావేజులు వ్రాయించుకున్నారు.ఇట్టి విషయంపై స్థల యజమాని రెండవ కుమారుడు అల్లాడి మహేష్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అసంబద్ధ రీతిలో అక్రమ టీన్ షెడ్ నిర్మాణం ఉన్న చోటును ఖాళీ స్థలంగా చూపిస్తూ అక్రమ రీతిలో కోరుట్ల సబ్ రిజిస్ట్రార్ అవినీతి అధికార దుర్వినియోగంతో అసంబద్ధ దస్తావేజులు తయారు చేయించుకున్నారని తను వారసుడని ఉండగా స్టేటస్ కో ఉత్తర్వులు ఉండగా ఆ అసంబద్ధ దస్తావేజులు ఏ విధంగా చెల్లుబాటు అవుతాయో పూర్తిస్థాయి విచారణలు జరిపి దస్తావేజుల తయారీకి సహాయ సహకారాలు అందించిన కోరుట్ల సబ్ రిజిస్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జగిత్యాల ఫిర్యాదు చేశానని తెలియజేశారు.

# సంఘ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ



యాదాద్రి నవంబర్ 17 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో బుధవారం మత్స్య సహకార సంగం భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఎమ్మెల్సీ నిధులను గతంలో 5 లక్షల రూపాయలు మంజూరు చేసినప్పటికీ పూర్తికాకపోవడంతో ఇటీవల మంజూరైన నిధుల నుండి అసంపూర్ణంగా మిగిలిన ఉన్న భవనానికి పూర్తి చేయడం కోసం 5లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని,వర్క్ ఆర్డర్ కూడా ఇవ్వడం అయినదని ఆయన తెలిపారు.పనులను వెంటనే పూర్తి చేయాలని సంఘం నాయకులు తెలియజేశారు.నాణ్యమైన పనులను దగ్గర ఉండి నిర్మాణం చేయించుకోవాలని చైర్మన్ చెవ్వ వెంకటేష్ కు తెలిపారు.గతంలో చేసిన నిర్మాణం పనిలో నాణ్యత లోపించిందని వాటిని సరిచేసి పూర్తి చేయాలని,అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో సందర్శించి అక్కడ కావలసిన వసతులను అడిగి పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకుని,ప్రహరి గోడ ఇతర అవసరాలు ఉన్నాయని,వాటిని కూడా పరిశీలిస్తానని ఎస్టిమేషన్ వేసి అధికారుల ద్వారా సమర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కలుకురి రాములు,సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి కూచిమల్ల సుధాకర్,మత్స్య శాఖ చైర్మన్ చెవ్వ వెంకటేష్, ఉపాధ్యక్షుడు పిట్టల కుమార్,ప్రధాన కార్యదర్శి నాగలి యాదగిరి,విద్యా కమిటీ చైర్మన్ కడవేరు యాదగిరి,గుర్రాల రాములు,బుడుగు కిష్టయ్య,పరకాల వెంకటేశం,గునిగంటి రాములు,మల్లం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పార్కుస్థలం కాపాడాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రికి వినతి



బాలాపూర్:నవంబర్17,ప్రజాపాలన (ప్రతినిధి) :మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడో డివిజన్ కార్పొరేటర్ లార్డ్స్ చిన్న బీరప్ప, కాలనీవాసులు ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్ కాలనీలో పార్కుస్థలం కబ్జాకు గురవుతుందని, కబ్జాకు గురికాకుండా కాపాడాలని, ఆ పార్క్ చుట్టు పహరి గోడ ను నిర్మించాలని, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రాన్ని మీర్ పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి సమక్షంలో అందజేశారు. మంత్రి వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు అతితొందరలో పార్కు చుట్టూ పహరి గోడ నిర్మించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ కాలనీ వాసులు, కాలనీ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా సంవిధన్ గౌరవ అభియాన్ జిల్లా కో కన్వీనర్ గా దామ రాజేష్



కోరుట్ల, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా సంవిధన్ గౌరవ అభియాన్ జగిత్యాల జిల్లా కో కన్వీనర్ కోరుట్ల పట్టణానికి చెందిన ధామ రాజేష్ ని నియమించారు. ఈ ఎన్నిక పట్ల దామా రాజేష్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, జగిత్యాల జిల్లా కన్వీనర్ అలుగుర్తి లక్ష్మీనారాయణ(స్వామి)కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రాంపూర్ గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 17 నవంబర్ ప్రజాపాలన : క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికే ప్రజా క్షేత్రంలోకి వస్తున్నామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం కోటపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ ఆధ్వర్యంలో మీతో నేను కార్యక్రమంలో భాగంగా గల్లీ గల్లీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాంపూర్ గ్రామ రైతులకు పంట పొలాల్లోకి వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉన్న పానాది (పార్మిషన్) రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఊరు మధ్యలో పాడు బడ్డ ఇళ్లను వెంటనే తొలగించి, మురుగు కాలువలు ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులతో శుభ్రపరచాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. పాత బావులపై పైకప్పులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మిషన్ భగీరథ నీటి పైపుల లీకేజీలు లేకుండా, నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 22, 25 సీపీఎం తెలంగాణా రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల కేంద్రంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగల భాస్కర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అని అన్నారు.జనవరిలో22,25 వరకు జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలకు యాచారం వ్యాపారస్తులు ప్రజలు ఈ మహాసభకు విరాళాలు ఇచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, మండల కార్యవర్గ సభ్యులు, అంజయ్య, బ్రహ్మయ్య చందు, జంగయ్య, కమిటీ సభ్యులు జగన్, శ్రీమన్నారాయణ,వినోద్ కుమార్, %ఎం%. వినోద్, వెంకటయ్య, లాజర్, జంగయ్య, మల్లేష్,తావు నాయక్, ధర్మన్న గూడెం సర్పంచ్ భాషయ్య, మాస్కు అరుణ, వివిధ గ్రామాల శాఖా కార్యదర్శులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలు చెల్లించాలంటూ ఇబ్రహీం పట్నం చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 17 ప్రజాపాలన ప్రతినిది :ఇబ్రహీంపట్నం చౌరస్తాలో పెండింగ్ లో ఉన్న ఉపకారవేతనాలు, ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసన్తా ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ సంజీవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రం లో నేడు ప్రభుత్వం విద్యార్థులను ఉపకారవేతనాలు, ఫీజు రియంబర్స్ మెంట్ లు చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురి చేయడం దారుణమని అన్నారు. స్కాలర్షిప్ లు ప్రభుత్వ భిక్ష కాదు,పేద విద్యార్థుల హక్కు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నకాలంలో చెల్లించకపోవడంతో ఫైనల్ ఇయర్ పూర్తయిన విద్యార్థులు సర్టిఫికేట్లు అందక ఉద్యోగాలకు ఇబ్బంది గా మారింది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని పెండింగ్ లో ఉన్న ఉపకారవేత్తనాలు,ఫీజు రియంబర్స్ మెంట్ లు వెంట వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. విద్యరెండేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ఆర్థిక శాఖ సరిగా విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని కాలేజీలు ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతిస్తామని విద్యార్థులను వేధిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ పైనే ఆశలు పెట్టుకున్న అనేక మంది పేద విద్యార్థులు ఏం చేయాలో తెలియక తలలు పట్టుకున్నారు. కొన్ని చోట్ల ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కూడా వెలుగులోకి రావడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. నిధుల కొరత కారణంగా రాష్ట్రంలో ఉన్నత, వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న 12.5 లక్షల మంది విద్యార్థులకు రూ .3,816 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ఆర్థిక శాఖ స్తంభింపజేసింది. ఈ బకాయిలు గత రెండేళ్లుగా పేరుకుపోయాయి. కొన్ని కాలేజీల మేనేజ్‌మెంట్‌లు కోర్సులు పూర్తయిన తర్వాత కూడా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను వెనక్కి తీసుకుంటున్నాయని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం 2019-20లో 1,500 కోట్ల రూపాయల బకాయిలను ఇటీవల విడుదల చేయడానికి ఆర్థిక శాఖ సంక్షేమ శాఖలకు టోకెన్లను కూడా జారీ చేసింది. కానీ ఆకస్మాత్తుగా చెల్లింపులను ఆపేసింది. వార్షిక కుటుంబ ఆదాయం రూ.2 లక్షల కన్నా తక్కువ ఉన్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు, బీసీ, ఈబీసీ మరియు మైనారిటీ విద్యార్థులు వార్షిక కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ .1.50 లక్షల కన్నా తక్కువ మరియు పట్టణ ప్రాంతాల్లో రూ .2 లక్షల లోపు ఉన్న వారు ఈ ప్రయోజనాన్ని పొందడానికి అర్హులు. ప్రతీ సంవత్సరం,దాదాపు 5.45 లక్షల మంది కొత్తగా ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం దరఖాస్తు చేకుంటారు. దాదాపు 7.99 లక్షల మంది రెన్యువల్ చేసుకుంటారు. ప్రభుత్వం సంవత్సరానికి రూ .2,300 కోట్లను ఫీజు రీయింబర్స్ కోసం విడుదల చేయాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం 2019-20 విద్యా సంవత్సరానికి కేవలం రూ .784 కోట్లను మాత్రమే విడుదల చేసింది. మరియు 2020-21 సంవత్సరానికి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ టెక్నీకల్ సెల్ కన్వీనర్ శశిధర్ రెడ్డి, నగర కార్యదర్శి హేమంత్ కుమార్, మహిళా నాయకులు అర్పిత, నాయకులు వినోద్, రాజు, శేఖర్, సిద్ధు, శివానందు, అభిలాష్, అరవింద్, సాయికృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కి కుడికాల హర్షిత ఎంపిక



బెల్లంపల్లి నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి: ఈ నెల 11, 12 తేదిల్లో ఆన్ లైన ద్వార నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ మాణక్ లో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్, విద్యార్థి కుడికాల హర్షిత్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అతను తయారు చేసిన వ్యవసాయ ఆటో మిషన్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపిక అయినందున కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఈరబత్తుల,రవిప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం, రాజారమేష్ మరియు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ఆయన్ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్షిత్ తయారు చేసిన వ్యవసాయ ఆటో మిషన్ ప్రాజెక్ట్ లో 3 స్థాయిలు ఉన్నాయని 1 వ స్థాయి లో ఆటోమాటిక్ గా వాటర్ ప్లాంటే0ట్ పద్ధతి ఇది మొక్కలకు తగినంత నీటిని ప్రవాహింప చేస్తుందని. నీరు సరిపోయిన వెంటనే దానికదే ఆగిపోతుందని, అలాగే రెండవ స్థాయి లేజర్ ట్రిప్ వైర్ టెక్నాలజీ ద్వారా ఏదైనా జంతువు పొలంలోకి ప్రవేశిస్తే దానిని గుర్తించి మొబైల్ ఫోనే కి వెంటనే సంకేతం ఇస్తుందని, మూడవ స్థాయిలో ఆటో మెటిక్ సీడ్ విత్తే యంత్రం ఇది స్వతహాగా విత్తనాలను నాటుతుందని ఈ ప్రాజెక్టు సెన్సార్ల సహాయంతో పనిచేస్తుందని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు తో మనం మొక్కలను, పంటలను, నీటి ప్రవాహం నుండి మరియు జంతువుల బారి నుండి రక్షించుకోవచ్చని ఈ ప్రాజెక్టు మొత్తం రైతుకు పూర్తి సహాయకారిగా ఉంటుందని. ఈ ప్రాజెక్టు తో ఉత్పాదకతను పెంచవచ్చని వారు తెలిపారు.

## 19 న జరిగే గంగా హారతి - అఖండ జ్యోతి ప్రజ్వలన జయప్రదం చేయండి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 17 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం, ఈ నెల 19 న ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో జరిగే గంగాహారతి- రాచకొండలో వెలసిన శివయ్యకు జ్యోతి ప్రజ్వలనకు మహోత్సవానికి నియోజకవర్గ ప్రాంత ప్రజలంతా కదలి వచ్చి ఈ అరుదైన దృశ్యాన్ని తిలకించాలని వీరపట్నం అఖండ ట్రస్ట్ చైర్మన్ సదా వెంకట రెడ్డి అన్నారు. అనంతరం ఆయన ఇబ్రహీంపట్నం కట్ట పైన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ వీరపటం అఖండ ట్రస్ట్ మహాసంకల్పం, వీరపట్నం పెద్దచెరువు పరిసర ప్రాంతాలు సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని కాంక్షిస్తూ 2015 సంవత్సరం నుండీ వీరపట్నం పెద్దచెరువులో గంగమ్మకు హారతిబి రాచకొండలో స్వయంభువుగా వెలసిన శివయ్యకు అఖండజ్యోతి నిర్వహించబడుతున్నది. ప్రకృతి కనుకరింతతో గత రెండు సంవత్సరాలుగా కురిచిన వర్షాలతో పెద్దచెరువులోకి సమృద్ధిగా నీరు రావడం మనందరికీ ఆనందదాయకమని అన్నారు. కనుకరించిన ఆ ప్రకృతికి కృతజ్ఞతతో వీరపట్నం పెద్దచెరువుతో అనుబందం ఉన్న ప్రతీ గ్రామాన్ని ఈ మహాకార్యంలో భాగస్వామ్యం చేయాలనే సదాశయంతో9 రోజులపాటు అఖండ సంకల్ప యాత్ర నిర్వహించి వందకుపైగా గ్రామలలోని కుటుంబాలనుండి సేకరించిన నూనేతో(తైలం) ఈ యేడు 19.11.2021 శుక్రవారం కార్తీకపౌర్ణమి రోజున సాయంత్రం 4 గం.లకు గంగమ్మకు హారతి వైభవంగా నిర్వహించబడుతున్నది. కావున పెద్దచెరువుతో అనుబందం ఉన్న ప్రతీ హృదయం ఈ గంగాహారతి కార్యంలో బాగస్తులు కావాలని వీరపట్నం అఖండ ట్రస్ట్ ఆహ్వానిస్తున్నదని తెలిపారు. దైవకార్యం, ధర్మకార్యంలో అందరు సామాన్యులే అందరూ సమానులే అంటూ ఆచరిద్దాంఅందరం పాల్గొందామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గంగాహారతి కార్యక్రమం కోసం ఈ ఏడు ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ ప్రాంతంతో అనుబంధం ఉన్న ప్రస్తుత కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆహ్వానించడం జరిగిందని వివరించారు. వీరితో స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర పెద్దలందరికీ ఆహ్వానించి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా అఖండ ట్రస్ట్ సభ్యులు బగ్గవరపు రమేష్ గుప్త, గోగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాకి శ్రీనివాస్ గౌడ్ , బాలచందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి నవంబర్ 17 వలిగొండ ప్రజా ప్రతినిధి మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో బుధవారంఇటీవల క్యాన్సర్ మహమ్మారి బారిన పడి మృతి చెందిన డివైఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు వేముల మల్లేష్ యొక్క కుమార్తెల పేర్లపై సిపిఎం గ్రామశాఖ అంబేద్కర్ యూత్ ల ఆధ్వర్యంలో సేకరించిన 41వేల రూపాయలను పోస్టు ఆఫీస్ లో డిపాజిట్ చేసిన బాండ్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం సీనియర్ నాయకులు పులిగిల్ల మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ కామ్రేడ్ వేముల మల్లేశ్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి,శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,సహాయ కార్యదర్శి మారబోయిన నర్సింహా,దొడ్డి భిక్షపతి, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు వేముల చంద్రయ్య,మామిడి గీతసురేష్,సిపిఎం నాయకులు వేముల ఆనంద్,కొమ్మిడి సత్తి రెడ్డి,వేముల నాగరాజు,కృష్ణ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్ధిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## జె.ఎన్.టి.యు.పి.హెచ్.డి. అడ్మీషన్లో అవకతవకలు-విద్యార్థుల ఆందోళన



హైదరాబాద్ 17 నవంబర్ ప్రజాపాలన ప్రతినిధి: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో పి.హెచ్.డి. 2021 సంవత్సరం ప్రవేశం కొరకు పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. యుజిసి, సి.యస్.ఐ.ఆర్. మరియు ఏదైనా ఇతర ప్రభుత్వ సంస్థలచే జాతీయ స్థాయి పరీక్షల ద్వారా జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జె.ఆర్.ఎఫ్) పొందిన అర్హులైన అభ్యర్థుల నుండి పూర్తి-సమయ పి.హెచ్.డి. పరిశోధన ప్రోగ్రామ్‌లలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తులు ఆహ్వానించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. పిహెచ్.డి. ఎంపికలో అవకతవకలు జరిగాయని న్యాయంగా సీటు రావాల్సిన విద్యార్థులకు అందలేదని, విద్యార్థులను ఎంపిక చేయడం లో పొరపాటు జరిగిందని విద్యార్థుల ఆరోపించారు. దీనిలో భాగంగానే బుధవారం నాడు అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో తమకు న్యాయం చేయాలని విద్యార్థులు ప్లే కార్డులతో యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను సంబంధించిన పోలీసు అధికారులు అరెస్టు చేశారు. న్యాయం కోసం వచ్చిన విద్యార్థులను అరెస్టు చేయడాన్ని విద్యార్థులు తీవ్రంగా ఖండిచారు.

## స్వామి అయ్యప్ప దేవాలయంలో లో ఉదయం సాయంత్రం దాతలు సహకారం పూజలు.. పడిపూజ



మధిర నవంబర్17 ప్రజాపాలన ప్రతినిధి స్వామి అయ్యప్ప దేవాలయం నందు ఈరోజు ఉదయాన్తమాన పూజలలో శ్రీ బత్తుల శ్రీనివానరావు లక్ష్మీ దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఉదయం ఐదున్నర గంటలకు గణపతి హెూమం తో మొదలై ఏడు గంటలకు ఈ కార్యక్రమం 9గంటలకు అభిషేకాలు సాయంత్రం ఎనిమిది సి వేణి 8:45 నిమిషాలకు స్వామి వారి హరిహరాసనం తో బత్తుల శ్రీను దాతలుసాయంత్రం పడిపూజ కార్యక్రమం సహకారంతో పడిపూజ పూజా కార్యక్రమం ఉన్నది తెలిపారు ఈ సందర్భంగా బత్తులమాట్లాడుతూ కార్తీకమాసంలో మొదటి మండల పూజ బుధవారం నాడు రావటం ఇదే రోజు సాయంత్రం పడి పూజ చేయడం స్వామి అయ్యప్ప దీవెనలుఉండాలని తెలిపారు అనంతరం స్వామి బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా తీర్థప్రసాదాలు అందించడం జరిగిందిపూజా కార్యక్రమాన్ని కేరళ సాంప్రదాయ ప్రకారం కేరళ నంబూద్రి శబరి దినేష్ చే జరుగుచున్నది మధ్య దాతల సహకారంతో మాల దారులకు శ్రీ బుచ్చయ్య అన్నదాన కార్యక్రమం జరిపారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని కార్తీక మాసంలో బుధవారంఅన్నదానం అన్నదానం చేయడం మాకు మా కుటుంబానికి తృప్తిగా ఉందని తెలిపారు పూజా కార్యక్రమంలో శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ట్రస్ట్ సభ్యులు మాలధారులు గురు స్వాములు ఆలయ అర్చకులు మహిళలు భక్తులు

## కుల సంఘాల భవన నిర్మాణానికి చెక్కుల పంపిణీ



కోరుట్ల, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :కోరుట్ల మండలంలోని జొగన్ పల్లి గ్రామాల్లో డీఎంఎఫ్టీ నిధుల నుండి కోరుట్ల నియోజక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు రెడ్డీస్ సంఘానికి 3,10,000/- ,గంగపుత్ర సంఘానికి 3,15,000/- లు మంజూరు చేయించారు. బుధవారం రోజున సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య కుల సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య మాట్లాడుతూ కుల సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుల సంఘాల నిధులు మంజూరు పట్ల రెడ్డీస్,గంగాపుత్ర సంఘ సభ్యులు హర్షం వ్యక్త%శీ% చేస్తూ,ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుకి,గ్రామ సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, వార్డ్ సభ్యులు బద్ధం రాజేశం, పల్లికొండ రమేష్, పల్లికోండ నర్సయ్య, సంఘ సభ్యులు బుచ్చిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,భూమా రెడ్డి,తోకల నర్సయ్య,స్వామి ,శేఖర్ , సంఘ సభ్యులు ,తదిధరులు పాల్గొన్నారు.

## నూతన ఈవో ఆర్డీ శాస్త్రిని సన్మానించిన సర్పంచ్లు



మధిర నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి :మధిర ఈవో ఆర్డిగా బాధ్యతలు శాస్త్రిని నూతనంగా బాధ్యతలు తీసుకున్న సర్పంచులు ప్రభాకర్, నరసింహారావు, పద్మావతి, చిట్టి బాబు, రామారావు టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మెండెం వెంకన్న ఘనంగా సన్మానించారు. శాస్త్రిఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచులకు తోటి ఉద్యోగస్తులకు అందర్నీ కలుపుకుంటూ ముందుకు సాగుతానని వారు తెలిపారు నాకు సన్మానం చేసిన సర్పంచులకు నాయకులకు అభినందనలు తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది పాల్గొన్నారు

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఆత్మకథలు – కథనాలు

బొంబాయి బట్టల మిల్లులు భారతదేశంలోని పారిశ్రామికీకరణకు తొలి ఆనవాళ్లు. ఇంగ్లాండులోను, దేశంలోని బట్టల మిల్లులలోను తయారయ్యే బట్టలు చవకగా దొరకడం వల్ల చేనేత కులాల వృత్తి అడుగంటి పోయింది. లక్షలాది మంది వంద యాభయ్యేళ్ళుగా బొంబాయి, సూరత్, అహ్మదాబాద్ వలస వెళ్ళి ఎక్కువ మంది బట్టల మిల్లులో కార్మికులుగా చేరుతూ వచ్చారు. అనేకమైన సమ్మెలు జరిగాయి. మహాత్మా జ్యోతిబాఫూలే, ఎన్.ఎమ్.లోకాండే నాయకత్వంలో సత్యశోధక ఉద్యమంద్వారా బట్టల మిల్లు కార్మికుల సంఘాలను నెలకొల్పారు. అమెరికాలోని చికాగోలోని సమ్మె కన్నా చాలా ముందుగా 1862లో 12 గంటలకు పనిగంటలు తగ్గించాలని సమ్మెచేసి జీతాలు పెంచుకొని సాధించారు. ఆ నగరాల విస్తరణలో, నిర్మాణంలో తెలంగాణ నుండి వెళ్ళిన వలస కార్మికులదే ప్రధానపాత్ర. రాజకీయాల్లో కూడా వారు ప్రముఖపాత్రనే నిర్వహించారు. మహాత్మా జ్యోతిబాఫూలే, ఎమ్.ఎన్. లోకాండే చేసిన సంస్కర ణలకు కార్మిక ఉద్యమాలతో వీరే ప్రధాన మద్దతుదారులుగా ఉండేవారు.

మిల్లు కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతా కూడా ప్రారంభించారు. కార్మికుల కోసం సింగిల్ రూమ్ చాల్ కొటీర్ (అపార్ట్‌మెంట్లు) కట్టించారు. పద్మశాలీలు బొంబాయికి పోవడం కార్మికులుగా పని చేయడం అనేది అమ్మమ్మ మేనమామల ఇంటికి పోయినట్టు, తల్లిగారింటికి పోయినట్టుగా జీవితంలో భాగమైపోయింది.

కొంతమంది బట్టల మిల్లులో పని పడక బీడీలు నేర్చుకున్నారు. మొదట బీడీలు మగవాళ్ళే చేసే వారు. బీడీలు చేస్తే కూలీ బట్టల మిల్లులో పనిచేసే కూలీతో పోల్చుకుని డిమాండ్ చేయడంతో బీడీ పరిశ్రమ అక్కడ నుండి తరలిస్తూ బొంబాయినుండి జాల్నా, నిజామాబాద్ మీదుగా ఆర్మూర్, కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాల, సిద్ధిపేట దాకా విస్తరించింది. క్రమంగా మగవాళ్ల నుండి మహిళల పరిశ్రమగా మారింది. మహిళల పరిశ్రమగా పరిణామం చెందే క్రమంలో బీడీల కూలీరేటు బట్టల మిల్లు కార్మికులతో కాకుండా వ్యవసాయ కూలీలతో, చేతివృత్తి ఆదాయంతో పోల్చుకొని దానికన్నా కాస్త ఎక్కువ సౌకర్యంగా వుంటుందని, నగదు రూపంలో కూలి గిడుతుందని, కులవృత్తులు కోల్పోతున్న వారు, అందులో ప్రధానంగా పద్మశాలీ మహిళలు బీడీ పరిశ్రమలో కార్మికులుగా చేరారు.

అలా మా అమ్మ బొంబాయిలో నాన్నతో పాటు వుంటూ బీడీలు నేర్చుకుంది. జగిత్యాలకు వచ్చాక బీడీ పరిశ్రమ లేకపోవడంతో కోరుట్లకు వలస వెళ్ళి బీడీలు చేసింది. అక్కడ కిరాయిలు, మంచినీళ్ళకు ఊరంతా కలిసి ఒకటే బావి వుండడం వల్ల నీళ్ళకోసమే గంటల తరబడి సమయం వృధా అయ్యేది. దాంతో అమ్మలాంటి నలుగురు కలిసి కంపెనీ మేనేజర్‌ను, పెద్ద సేఠ్‌ను అడిగి జగిత్యాలలో బీడీల తయారీ కేంద్రాన్ని పెట్టించుకున్నారు. అలా అమ్మ బీడీలు చేస్తూ కష్టపడి చదివిస్తూ మా అన్నపై, నాపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. అమ్మానాన్నల గురించి 'విహారం' కావ్యంలో యిలా రాశాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## నూతన ఎస్సై కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ యువ నాయకులు బిపి నాయక్



బోనకల్, నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక పోలీస్ లో నూతన తొలి మహిళ ఎస్సైగా తేజావత్ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి యువనేత ఎన్ఆర్ఐ బిపి నాయక్, ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ బోనకల్ పోలీస్ స్టేషన్ చరిత్రలో మొట్టమొదటి మహిళా సబ్ ఇన్స్పెక్టర్ గా వచ్చిన కవిత ని బోనకల్ ఆడపడుచుగా అభివర్ణించి చీరను బహూకరించి గ్రామ కుటుంబంలో ఆహ్వానించారు. శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి బోనకల్ మండల అధ్యక్షులు గుగులోత కిషన్ నాయక్, భూక్యారమేష్ నాయక్, ఉపేంద్ర ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి అయ్యప్ప అన్నదాన సేవా సమితి ఆర్ వి ఆర్ సిండికేట్ ఎస్సై సతీష్ కుమార్ అన్నదాన వితరణ



నవంబర్17 ప్రజా పాలన ప్రతినిధి : స్వామి అయ్యప్ప అన్నదాన సేవా సమితిఅర్.వి స్వామి సిండికేట్– మధిర వారి అధ్వర్యంలో ఈ రోజు జరిగిన అన్నదాన కార్యక్రమానికి టౌన్ %ూ×% శ్రీ సోమా సతీష్ కుమార్ వారి కుటుంబంతో కలసి పాల్గొని అయుప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈరోజు ఆర్వీ స్వామి సిండికేట్ స్వాముల కు ఉదయం సాయంత్రం భిక్ష ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమం నిర్వహిస్తునందుకు అర్.వి స్వామీ సిండికేట్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్తీకమాసంలో బుధవారం స్వామి అయ్యప్ప మాల దారులకు కు అన్నదానం చేయడం అన్నం పరబ్రహ్మ స్వరూపం అని తెలిపారు మాకు ఎంతో ఆనందంగాఉ ందనితెలిపారుతెలిపారు.అనంతరం మలాధరులు వారికి శాలువా కప్పి చిరు సత్కారం చేసి వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి వారి కృపా కటాక్షములు ఎల్లవేళల ఉండాలని కోరారు.

## జగద్గిరిగుట్టలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం



హైదరాబాద్ 17 నవంబర్ ప్రజాపాలన ప్రతినిధి: జగద్గిరిగుట్ట మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నాడు జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు శ్రీ జి చెన్నయ్య గారు పాల్గొని ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 5వ తేదీ నుంచి ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన 'హలో మాల– –చలో ఢిల్లీ' కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ డిసెంబర్ 5 నుండి 14 వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించే ర్యాలీ నిరసన కార్యక్రమంలో అత్యధికంగా రెండు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో మాల మహానాడు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి విచ్చేసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన పిలుపును రాజ్యాంగ బద్ధంగా న్యాయ బద్ధంగా లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. అదే విధంగా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రవేశపెట్టే బిల్లును అడ్డుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. అదేవిధంగా బిఎస్పీ అధినేత మాయావతి మరియు కేంద్ర సామాజిక మంత్రి వర్యులు రాందాస్ అథవాలే కలిసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మద్దతు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుర్గయ్య మాలమహానాడు జగద్గిరిగుట్ట అధ్యక్షుడు రాజేశ్వరరావు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భగత్ సింగ్ నగర్ వెంకటేష్, మాలమహానాడు జగద్గిరిగుట్ట ఉపాధ్యక్షుడు మల్లేష్ ,క్యాషియర్ అబ్రహం, జగద్గిరిగుట్ట వర్కింగ్ ప్రెసిడెంట్, సోమనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు స్థానిక సంస్థల ఎం ఎల్ సి ఎన్నికలలో అవకాశం కల్పించాలి : పుటం పురుషోత్తమ రావు పటేల్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) : వ్యవసాయ ఆధారితంగా జీవనం సాగిస్తున్న మున్నూరు కాపులకు రానున్న స్థానిక సంస్థల ఎం ఎల్ సి ఎన్నికలలో అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్.రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న కులాలలో మున్నూరు కాపులు ఒకటని, తెలంగాణ ఉద్యమం సమయంలో సకల జనుల సమ్మెలో, వంటావార్పు లాంటి ప్రతీ ఒక్క సందర్భంలో కేసీఆర్ వెన్నంటి నడిచిన మున్నూరు కాపులకు గవర్నర్ కోటాలో, ఎం ఎల్ ఏ కోటాలో అవకాశం దక్కలేదని కనీసం స్థానిక సంస్థల ఎన్నికలలో అయినా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే గడువు ముగిసిన ఎం ఎల్ సి లలో చాలా మంది మున్నూరు కాపులుండగా,కొత్తగా ఎన్నికైన వారిలో ఒక్కరికి కూడా అవకాశం దక్కకపోవడంతో మున్నూరు కాపు కులస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారన్నారు.అలాగే మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొండా దేవయ్య పటేల్,మనోజ్ కుమార్, ఆకుల వీరాస్వామి,సుమిత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాం కటింగ్ లేకుండా మిల్లర్లు కొనుగోలు చేయాలి: వడ్లూరి లక్ష్మణ్ కుమార్



వెల్గటూర్, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : జగిత్యాల జిల్లా డిసి.సి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్గటూర్ మండలం లోని అంబారిపేట్, ముత్తు నూర్ మరియు జగదేవ్ పేట్ గ్రామాలలో బుధవారం రోజు వడ్ల సెంటర్లను దర్శించారు. వరి కొనుగోలు కేంద్రాల లో రైతులు పడుతున్న బాధలను విని తొందరగా వడ్లను కొనుగోలు మిల్లర్ల మొదలుపెట్టాలి అలాగే తప్ప, తలు లేకుండా ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రైతుల బాధలను విని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమములో వెల్గటూర్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, గుండంటి జితేందర్ రెడ్డి,మెరుగు మురళి,శ్రీకాంత్ రావు,ముత్తు నూర్ ఎంపి.టి.సి మంజుల,వెంకటస్వామి,సత్య నారాయణ రావు,పుధరి రమేష్, సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షుడు గొల్ల తిరుపతి,లచ్చిరెడ్డి ,గంగయ్య. గడ్డం మల్లారెడ్డి. తిరుపతి ,హరీష్ ,తిరుపతిరెడ్డి,శంకరయ్య,గుండంటి వెంకట్ రెడ్డి ,సింగతీమహేష్,బోరకుంట రాజయ్య, రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడికి సన్మానం



కొడిమ్యాల, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేట గ్రామపంచాయతీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు గ్రామపంచాయతీ సేవలపై ఈనెల22న కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ లో నిర్వహించే జాతీయ స్థాయి వర్క్ షాప్ కు ఎంపిక కావడం తోపలువురు నాయకులు పునుగోటి కృష్ణారావును శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, మాట్లాడుతూ గ్రామపంచాయతీ సేవలపై జాతీయ స్థాయిలో నిర్వహించే వర్క్ షాప్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి హిమ్మత్ రావు పేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా మీకు ఆహ్వానం అందడం మన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ సింగిల్విండో చైర్మన్ పోలు రాజేందర్, వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, సర్పంచులు సామంతుల ప్రభాకర్ తునికి నర్సయ్య ఏగుర్ల తిరుపతి,గరిగంటి మల్లేశం, మహేష్ మహిపాల్,మల్లేష్ యాదవ్, బొడ్డు రమేష్, నరేష్, ఉపసర్పంచ్ లఫోరం మండల అధ్యక్షులు కోలాపురం రమేష్, నాయకులు ,ఆకునూరి మల్లయ్య,తిరుపతి రెడ్డి,సాగర్ రావు, కృష్ణాకర్,పవన్, రఘునందన్,బుర్ర సంతు,తిరుమలేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మృత్యుంజయ స్వామికి ప్రత్యేక పూజలు..



మధిర నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి :మధిర శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక అలంకరణ పూజలలో భాగంగా నేడు స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు.

నేడునెల18 గురువారం రోజుననే కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని నిర్వహించుకోవాలని, అని దీనిలో భాగంగా 365 వత్తులతో కార్తీక దీపాలను వెలిగించే ఈ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించుకోవాలని ఆలయ అర్చకులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ పేర్కొన్నారు. అలాగే స్వామి వారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, తెల్లవారుజామున మూడు గంటల నుండి ప్రారంభమవుతాయని, భక్తులు గమనించాలని కోరారు.

## ఉస్మానియా యూనివర్సిటీ మరియు సీతాఫల్ మండి కూడలిలో ట్రాఫిక్ జామ్



హైదరాబాద్ 16 నవంబర్ ప్రజాపాలన ప్రతినిధి: నగరంలో వివిధ రకాల వాహనాలు సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. దీని వల్ల నగరంలో ట్రాఫిక్ అంతరాయం జరుగుతుంది. ట్రాఫిక్ పోలీసు అధికారులు నగరాల్లో ట్రాఫిక్ అంతరాయం ను నివారించడానికి అనేక ప్రయోగాలు చేసి ఎప్పటికి పూర్తి నివారణ సాధ్యం జరగడం లేదు. దీనికి వివిధ రకాల కారణాలు ఉన్నాయని చెప్పి వచ్చు. రోజు రోజుకు పెరుగుతున్న వాహనాలు, ఇరుకు రోడ్లు, అభివృద్ధి పేరుతో రోడ్డు, వంతెన నిర్మాణ పనులు.ఇంతే కాకుండా ఇతర డిపార్ట్మెంట్ పనులు విద్యుత్ శాఖ, శానిటేషన్, మంచినీటి సరఫరా, టెలిఫోన్ శాఖ, కేబుల్ టీవీ,గ్యాస్ లైన్... ఇలా చాంతాడంత లిస్ట్ తయారు అవుతుంది. ముఖ్యంగా ఉదయం సాయంత్రం ఆఫీసులకు వెళ్లే వారు వ్యాపార సంస్థలు స్కూళ్లు కాలేజీలకు వెళ్లే వారు వచ్చే వారి హడావుడి ఎక్కువగా ఉంటుంది.ఇంతటి బిజీ సమయంలో డ్రైవింగ్ నేర్పించే వాహనాలతో ఉస్మానియా విశ్వవిద్యాలయం మరియు సీతాఫల్ మండి వెళ్లే కూడలిలో మంగళవారం నాటి సాయంత్రం ట్రాఫిక్ జామ్ కావడం తో కొద్ది సేపు వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రద్దీ వేళలో ట్రాఫిక్ జామ్ కావడంతో డ్రైవింగ్ స్కూల్ వాహన యజమానితో వాగ్వాదానికి దిగిన వివిధ వాహనదారులు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిబ్బందిని వాహన దారులు కోరుకుంటున్నారు.

## 'పల్లె నుండి ఢిల్లీ' జ్ఞాన యుద్ధ యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు



హైదరాబాద్ 16 నవంబర్ ప్రజాపాలన ప్రతినిధి: 'పల్లె నుంచి ఢిల్లీ' యాత్ర అనే గోడ పత్రిక మాల మహానాడు బృందం మంగళవారం నాడు ట్యాంక్ బండ్ వద్ద ఆవిష్కరించారు.భారత కరెన్సీ నోట్ల పైన డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటం ముద్రించాలని డిమాండ్ చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు. అంతేకాకుండాఅన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలు సైతం డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటం ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల వేడుకల సందర్భంగా చిత్ర పటాన్ని తప్పకుండా ఏర్పాటు చేసి జాతీయ జెండాను ఆవిష్కరించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.మంగళవారం నాడు భారత కరెన్సీ నోట్ల ముద్రణ కమిటీ ఆధ్వర్యంలో జేరిపోతుల పరుశు రాం చేపట్టిన జ్ఞాన యుద్ధ యాత్ర 'పల్లె నుంచి ఢిల్లీ' వరకు చైతన్య యాత్ర గోడ పత్రిక ను ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం సాక్షిగా దళిత సంఘాల నేతలు ఆధ్వర్యంలో విడుదల చేశారు.

## ఘనంగా జాతీయ గిరిజన స్వాతంత్ర సమరయోధులు భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు



బోనకల్, నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి:: భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వంలో స్వాతంత్ర సమరయోధులు శ్రీ భగవాన్ బిర్సా ముండా గారికి ప్రత్యేక స్థానం కల్పించి జన్ జాతీయ గౌరవ్ దివస్ గా ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రంలో బీజేపీ యువ నాయకులు ఎన్ఆర్ఐ బీపీ నాయక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీపి నాయక్ మాట్లాడుతూ బిర్సా ముండా పోరాటపటిమను ప్రజలకు వివరించారు . రానున్న కాలంలో జాతీయ గిరిజన గౌరవ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పండుగలా జరపాలని, నవంబర్ 15న సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్, సేవాలాల్ మహారాజ్ సమితి అధ్యక్షులు భూక్య రమేష్ నాయక్, కోర్ కమిటీ సభ్యులు ఉపేంద్ర, ధనుష్ భూక్యా గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానికి ఆదిపురుష్ ఖరీదైన బహుమానం



పాన్ ఇండియా సూపర్ స్టార్ గా కీర్తించబడుతున్న యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే అనడంలో సందేహం లేదు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా ప్రభాస్ కు అభిమానులు ఉన్నారు. యూత్ ఆడియన్స్ ముఖ్యంగా అమ్మాయిలు ప్రభాస్ అంటే పడి చచ్చి పోతారు. ప్రభాస్ ను అభిమానించే వారు రకరకాలుగా తమ అభిమానంను సోషల్ మీడియా ద్వారా చూపిస్తూ ఉంటారు. ఇటీవల ప్రభాస్ సినిమా రాధే శ్యామ్ పాట ఆలస్యం అయినప్పుడు.. ఆయన ఫస్ట్ లుక్ ను విడుదల చేయని సమయంలో అభిమానులు ఏ రేంజ్ లో యూవీ క్రియేషన్స్ ను ట్రోల్ చేశారో తెల్సిందే. సోషల్ మీడియాలో ఏకంగా యూవీ క్రియేషన్స్ ను ట్రోల్ చేసి ట్రెండ్ చేసిన ఘనత ప్రభాస్ అభిమానులకు దక్కింది. సోషల్ మీడియాలో ప్రభాస్ అభిమానులు సెన్సేషన్ క్రియేట్ చేశారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.తనపై ఎంతో అభిమానం చూపిస్తున్న అభిమానులు అంటే ప్రభాస్ కు కూడా ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. వారి కోసం ఎంత చేసినా తక్కువే.. ఏం చేసినా తక్కువే అంటూ ప్రభాస్ పదే పదే అంటూ ఉంటాడు. తాజాగా ప్రభాస్ తన వీరాభిమానిని కలిశాడు. అతడు తన తలపై ప్రభాస్ అని అక్షరాలు కనిపించేలా జుట్టు కట్ చేసుకున్నాడు. అది చూసి ప్రభాస్ నవ్వుకున్నాడు. అతడి అభిమానంకు ముచ్చటేసిన ప్రభాస్ కొద్ది సమయం పక్కన కూర్చోబెట్టుకుని సరదాగా మాట్లాడాడు. ఆ తర్వాత ఆ వీరాభిమానికి ఖరీదైన వాచ్ ను కూడా బహుమానంగా ప్రభాస్ అందజేశాడు. ప్రస్తుతం ఆ వీరాభిమాని ఫొటో మరియు ప్రభాస్ ఇచ్చిన గిఫ్ట్ వాచ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ మంచి మనసు మరోసారి ఇలా నిరూపితం అయ్యింది అంటూ సోషల్ మీడియాలో నెటిజన్స్ ఈ ఫొటోను షేర్ చేస్తూ ఉన్నారు.ఇక ప్రభాస్ సినిమాల విషయానికి వస్తే సంక్రాంతికి రాధే శ్యామ్ విడుదలకు సిద్దం అయ్యింది. షూటింగ్ ఇప్పటికే పూర్తి అయిన రాధే శ్యామ్ సినిమా అతి త్వరలోనే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కూడా పూర్తి చేసుకోబోతున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఇక ఆదిపురుష్ సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది. ప్రస్తుతం మోషన్ గ్రాఫిక్స్ వర్క్ జరుగుతోంది. ఆదిపురుష్ ను 2022 ఆగస్టులో విడుదల చేయబోతున్న విషయం తెల్సిందే. త్వరలో సలార్ కొత్త షెడ్యూల్ లో ప్రభాస్ పాల్గొనబోతున్నాడు. కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ రూపొందుతున్న విషయం తెల్సిందే. మరో వైపు మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రాజెక్ట్ కే అనే భారీ పాన్ వరల్డ్ మూవీని ప్రభాస్ చేయబోతున్నాడు. ఇటీవలే సందీప్ వంగ దర్శకత్వంలో స్పిరిట్ అనే సినిమాను కూడా ప్రకటించిన ప్రభాస్ వచ్చే రెండేళ్లు ఫుల్ బిజీగా వరుసగా సినిమాలు చేయబోతున్నాడు. అభిమానుల ముందుకు 2022 లో రెండు లేదా మూడు సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. బాహుబలి.. సాహో సినిమా లకు ఎక్కువ సమయం తీసుకున్న కారణంగా ఇన్నేళ్ల సినీ కెరీర్ లో ప్రభాస్ తన 25వ సినిమా మార్క్ ను దాటలేక పోయాడు. అందుకే ఏడాదికి రెండు మూడు సినిమాలైనా ఇకపై చేయాలని ప్రభాస్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.

# బంగార్రాజు వదిలిన 'అనుభవించు రాజా' ట్రైలర్..!




రాజ్ తరుణ్ – కాశిష్ ఖాన్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కుతున్న తాజా చిత్రం "అనుభవించు రాజా". శ్రీను గవిరెడ్డి ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఔట్ అండ్ ఔట్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ చి నవంబర్ 26న ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కు సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.ఇప్పటికే విడుదలైన 'అనుభవించు రాజా' ప్రచార చిత్రాలు – టీజర్ – పాటలు మంచి స్పందన తెచ్చుకున్నాయి. ఫస్ట్ లుక్ ని లాంచ్ చేసిన కింగ్ అక్కినేని నాగార్జున.. ఈరోజు బుధవారం ఉదయం ట్రైలర్ ను రిలీజ్ చేసి చిత్ర బృందానికి శుభా కాంక్షలు తెలిపారు. ట్రైలర్ విషయానికొస్తే.. 'రూపాయి పాపాయి లాంటిదిరా.. దాన్ని పెంచి పెద్దది చేసుకోవాలిగానీ ఎవడి చేతుల్లో పడితే వాడి చేతుల్లో పెట్టకూడదు' అనే డైలాగ్ తో ప్రారభమైంది.రాజ్ తరుణ్ ను సెక్యూరిటీ జాబ్ చేసుకొనే యువకుడిగా పరిచయం చేసారు. కానీ అతని ఒరిజినల్ క్యారక్టర్ వేరే ఉంది. తన ఊర్లో అతను జూదాలు ఆడుకుంటూ సరదాగా లైఫ్ ని ఎంజాయ్ చేసే ఓ జల్సారాయుడు అని తెలుస్తోంది. 'బంగారం గాడి మనసు సినిమా హాల్ లాంటిది.. వారానికో సినిమా వస్తుంటది.. పోతుంటది. ఏదీ పర్మెనెంట్ గా ఆడదిక్కడ' అనే డైలాగ్ హీరో క్యారెక్టరైజేషన్ ఏంటో చెబుతుంది.అయితే బంగారం సిటీకి వచ్చిన తర్వాత సెక్యూరిటీ గార్డులంటే అలర్జీ అనే శ్రుతి అనే అమ్మాయి ప్రేమలో పడ్డాడు. మరి ఆ అమ్మాయిని ఎలా ప్రేమలో దించుతాడో అనేది సినిమాలో చూడాలి. ఈ కథ ఇటు పల్లెలోను అటు పట్నంలోనూ నడుస్తుంది. 'వచ్చే సంవత్సరం ఇదే రోజు ఇక్కడే జెండా ఎగరేస్తా.. బంగారంగా కాదు.. ప్రెసెడెంట్ బంగారంగా' అంటూ సినిమాలో రాజ్ తరుణ్ లక్ష్యం ఎంటనేది ట్రైలర్ చివర్లో చూపించారు. ఇందులో యాక్షన్ కు కూడా ప్రాధాన్యత ఉన్నట్లు హింట్ ఇచ్చారు.పల్లెటూరి నేపథ్యంలో వినోదాత్మక అంశాలతో వచ్చిన 'అనుభవించు రాజా' ట్రైలర్ విశేషంగా అలరిస్తోంది. రాజ్ తరుణ్ బాడీ లాంగ్వేజ్ కు తగిన పాత్రలో ఆకట్టుకున్నాడు. మరి యువ హీరోకి ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి. పోసాని కృష్ణమురళి – ఆడుకాలమ్ నరేన్ – అజయ్ – సుదర్శన్ – టెంపర్ వంశీ – ఆదర్శ్ బాలకృష్ణ – రవి కృష్ణ – భూపాల్ రాజు – అరి యానా తదితరులు ఇతర పాత్రలు పోషించారు.'అనుభవించు రాజా' చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పీ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. సుప్రియ యార్లగడ్డ నిర్మాతగా వ్యవహరించారు. గోపీ సుందర్ సంగీతం సమకూర్చారు. నగేష్ బానెల్ సినిమాటోగ్రఫీ అందించగా.. చోటా కె ప్రసాద్ ఎడిటర్ గా వర్క్ చేశారు. సుప్రియా బట్టేపాటి – రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్స్ గా వ్యవహరించారు.

# ఏపీలో అంగరంగ వైభవంగా 'అఖండ' వేడుక



బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన అఖండ సినిమా విడుదలకు సిద్దం అయ్యింది. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూసిన అఖండ సినిమాను డిసెంబర్ 2న విడుదల కాబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. విడుదల తేదీకి మరో రెండు వారాల సమయమే ఉన్న నేపథ్యంలో బోయపాటి అండ్ టీమ్ ప్రమోషనల్ కార్యక్రమాలకు సిద్దం అయ్యారు. భారీ ఎత్తున అఖండ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించేందుకు ఇప్పటికే శ్రేయాస్ మీడియా వారితో ఒప్పందం చేసుకున్నారట. ఈమధ్య కాలంలో శ్రేయాస్ మీడియా భారీ ఈవెంట్స్ ను అత్యంత విభిన్నంగా నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. అందుకే అఖండ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను కూడా శ్రేయాస్ మీడియా ఖచ్చితంగా వైభవంగా నిర్వహిస్తుందని ఇండస్ట్రీ వర్గాల వారు మరియు మీడియా వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అఖండ ప్రీ రిలీజ్ వేడుకను వైజాగ్ లో నిర్వహించబోతున్నారట. అందుకోసం ఇప్పటికే అక్కడ ఒక ప్లేస్ ను ఎంపిక చేశారని.. త్వరలోనే ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించబోతున్నట్లుగా చెబుతున్నారు. ఏపీలో ప్రీ రిలీజ్ వేడుక వేదికకు సంబంధించి ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటన రావడంతో పాటు అక్కడ ఏర్పాట్లు కూడా మొదలు అవ్వబోతున్నాయి. మళ్లీ హైదరాబాద్ లో కూడా ప్రమోషనల్ ఈవెంట్స్ ను నిర్వహించాల్సి ఉంది. కనుక విడుదలకు పది రోజుల ముందుగానే అఖండ సినిమా ప్రీ రిలీజ్ వేడుక ఏపీలో నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారని సమాచారం అందుతోంది. భారీ ఎత్తున అంచనాలున్న అఖండ సినిమా ప్రీ రిలీజ్ వేడుక అంగరంగ వైభవంగా జరుగనుందట. భారీ ఎత్తున తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మరియు నందమూరి అభిమానులు హాజరు అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. బాలయ్య తో పాటు ఇంకా పలువురు తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కూడా ఈ కార్యక్రమంలో హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయి.బోయపాటి దర్శకత్వంలో బాలయ్య ఇప్పటికే సింహా మరియు లెంజెండ్ సినిమా లు చేసి ఘన విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు వీరి కాంబోలో రూపొందిన అఖండ సినిమా హ్యాట్రిక్ ను దక్కించుకుంటుందనే నమ్మకంతో అంతా ఉన్నారు. రికార్డు లు బద్దలు కొట్టేలా అఖండ సినిమా వసూళ్లు ఉంటాయనే నమ్మకంతో నందమూరి అభిమానులు ఉన్నారు. బాలయ్య కెరీర్ లోనే అత్యధిక వసూళ్లను అఖండ దక్కించుకోబోతున్నట్లుగా నమ్మకం వ్యక్తం అవుతోంది. ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా రూపొందిన ఈ సినిమాలో శ్రీకాంత్ మెయిన్ విలన్ గా కనిపించబోతున్నాడు. జగపతిబాబు కీలక పాత్రలో నటించాడు. ఇటీవల విడుదల అయిన ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. బాలయ్య రెండు పాత్రల్లో కనిపించబోతున్నాడు. ముఖ్యంగా అఖండ అఘోర లుక్ లో బాలయ్య అల్లాడిస్తున్నాడు. సినిమా పై అంచనాలు భారీగా పెంచేసిన అఖండ ట్రైలర్ భారీ వ్యూస్ తో దూసుకు పోతుంది.

# వంద కోట్ల సినిమాల దర్శకుడు



సినిమా ఇండస్ట్రీలో ముఖ్యంగా బాలీవుడ్ లో ఇప్పుడు వంద కోట్ల సినిమా అంటే సాదారణం అయ్యింది. కరోనా వల్ల రెండేళ్లుగా బాలీవుడ్ లో సినిమా లు పెద్దగా లేవు. థియేటర్లు పూర్తి స్థాయిలో ఓపెన్ అయిన తర్వాత విడుదల అయిన మొదటి భారీ సినిమా సూర్యవంశీ. అంతా అనుకున్నట్లుగానే ఈ సినిమా వంద కోట్లకు మించి వసూళ్లను దక్కించుకుంది. ముందు ముందు కూడా వంద కోట్ల సినిమాలు మరిన్ని వస్తాయనే నమ్మకంతో సినీ ప్రేమికులు ఎదురు చూస్తున్నారు. స్టార్ హీరో సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద వంద కోట్ల సినిమాలను దక్కించుకుం టున్నాయి. కాని దర్శకులకు ఆ అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. దర్శకులు ఒకసారి చేస్తే భారీ వసూళ్లు రావచ్చు.. మరోసారి అంతగా వసూళ్లు రాకపోవచ్చు. కాని ఒక దర్శకుడు మాత్రం వరుసగా వంద కోట్ల సినిమాలను బాలీవుడ్ కు అందిస్తున్నాడు. ఆయన సినిమాలు వంద కోట్లను క్రాస్ చేసి రెండు వందల కోట్లు అంతకు మించి కూడా వసూళ్లు చేస్తున్నాయి.ఆయన మరెవ్వరో కాదు బాలీవుడ్ పక్కా కమర్షియల్ డైరెక్టర్ రోహిత్ శెట్టి. ఈయన రీమేక్ చేసినా.. సొంత కథతో చేసినా మరే రకంగా చేసినా కూడా మాస్ తో పాటు అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది. ఈయన చేసే ప్రతి ఒక్క మాస్ మూవీ కూడా వంద కోట్లకు పైగానే వసూళ్లను దక్కించుకుంటూ రికార్డులు సృష్టిస్తూ వస్తోంది. మొన్న వచ్చిన సూర్యవంశీ సినిమా కూడా ఈయన దర్శకత్వంలో రూపొందినదే అనే విషయం తెల్సిందే. కరోనా సెకండ్ వేవ్ తర్వాత థియేటర్లు పూర్తి స్థాయిలో ఓపెన్ అయ్యి విడుదల అయిన ఈ సినిమా కు మంచి వసూళ్లు నమోదు అవ్వడంతో బాలీవుడ్ కు ఊపు వచ్చింది. ఏకంగా రెండు వందల కోట్లకు పైగా వసూళ్లను ఈ సినిమా దక్కించుకుంది. సాదారణంగా అయితే రెండు వందల కోట్లు మామూలు విషయమే.. కాని కరోనా భయం ఇంకా జనాల్లో ఉంది.. అయినా కూడా జనాలు థియేటర్లకు వచ్చి ఈ సినిమా చూశారు అంటే ఖచ్చితంగా అది రోహిత్ శెట్టి వల్లే అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.సూర్యవంశీ తో కలిపి ఇప్పటి వరకు ఆయన దర్శకత్వంలో వచ్చిన 9 సినిమా లు వంద కోట్లు అంతకు మించి వసూళ్లను దక్కించుకున్నాయి. పక్కా కరమర్షియల్ దర్శకుడిగా పేరున్న ఈయన బడ్జెట్ కూడా భారీగా ఏమీ ఖర్చు చేయడు.. విజువల్ వండర్ లను క్రియేట్ చేయడు.. భారీ సెట్టింగ్స్ ను వేయించడు.. వీఎఫ్ఎక్స్ కోసం కోట్లు ఖర్చు చేయడు. అయినా కూడా ఆయన పక్కా మాస్ సినిమాలను తెరకెక్కించి వందల కోట్లను సునాయాసంగా కొల్లగొడుతున్నాడు. ఇప్పటి వరకు ఇండియన్ సినీ చరిత్రలో ఇన్ని వంద కోట్ల సినిమాలను దక్కించుకున్న దర్శకుడు లేడు. ముందు ముందు కూడా ఈయన నుండి రాబోతున్న సినిమాలు సునాయాసంగా వంద కోట్లు అంతకు మించి వసూళ్లు చేస్తాయి. కనుక ఈయన వంద కోట్ల సినిమా జాబితా మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈయన దర్శకత్వంలో చేసేందుకు బాలీవుడ్ స్టార్ హీరోలు క్యూ కట్టడం కు కారనం ఆయన వంద కోట్ల సినిమాల జాబిత అంత ఉండటమే అంటూ విశ్లేషకులు అంటున్నారు.

## సూర్యకి అండగా సిద్ధార్థ్, అసురణ్ దర్శకుడు.!

కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం "జై భీమ్" మళ్ళీ ఓవరాల్ ఓటిటి హిట్ అయ్యిన సంగతి తెలిసిందే. భారీ రేటింగ్స్ తో మాత్రమే కాకుండా భారీ వ్యూవర్ షిప్స్ తో ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ ని అందుకుంది. అయితే ఈ చిత్రం నిజ జీవిత సంఘటనలు ఆధారంగా దర్శకుడు టీ జె జ్ఞానవేల్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.అయితే తమిళ్ మరియు తెలుగులో రిలీజ్ అయ్యి మంచి ఫీడ్ బ్యాక్ అందుకుంటుంది అనే లోపే కొన్ని ఊహించని చిక్కులు సూర్యకి మరియు చిత్ర యూనిట్ కి ఎదురయ్యాయి. కులం పరంగా సినిమాలో కొన్ని సన్నివేశాలు పరంగా సూర్యకి బెదిరింపులు, నోటీసులు వెళ్లాయి. అయితే తమిళ్ హీరోలకి ఇవి కొత్త కాదు కానీ అదే సమయంలో వారికి అండగా మొత్తం ఇండస్ట్రీ కూడా ఏకమైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989